


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 20-10-2022 సంపుటి : 04 సంచిక : 54 పేజీలు : 4 వెల : రూ 3-00


# రక్షణరంగ ఎగుమతులు పెరిగాయి

**డిఫెన్స్ ఎక్స్ పో కొత్త ప్రారంభానికి ప్రతీక**
**గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్ పో ప్రారంభించిన మోడీ**




గాంధీనగర్,అక్టోబర్19: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డిఫెన్స్ ఎక్స్ పో 2022 బుధవారం ప్రారంభించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో ఢిఫెన్స్ ఎక్స్ పో నాలుగు రోజుల పాటు జరగనుంది. ఈ సందర్భంగా పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చూట్టారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్‌లో రెండు రోజులు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా గాంధీనగర్‌లో డిఫెన్స్ ఎక్స్‌పో 2022ను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ, ఉత్తర గుజరాత్‌లోని దీసాలో కొత్త ఎయిర్ బేస్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. ఈ డిఫెన్స్ ఎక్స్ పో కొత్త ప్రారంభానికి ప్రతీక అంటూ పేర్కొన్నారు. భారతదేశ రక్షణ ఉత్పత్తి సామర్థ్యాలను ప్రదర్శించడం దీని ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ ఎక్స్ పోలో కేవలం భారతదేశానికి చెందిన కంపెనీలు మాత్రమే పాల్గొంటున్నాయని.. మన శక్తిని ప్రపంచానికి చాటిచెప్పడమే దీని ముఖ్య ఉద్దేశంఅని పేర్కొన్నారు.దీనిలోభారత్ సరికొత్త ముఖచిత్రం కనిపిస్తుందన్నారు. సందర్భంగా ప్రధాని మోడీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశం చాలా ముందుకు వచ్చిందని.. ఇంతకు ముందు పావురాలను విడిచి పెట్టాం..ఇప్పుడుచిరుతలనువదులు తున్నామంటూ పేర్కొన్నారు. దిగుమతి కోసం నిషేధించబడే 101 వస్తువుల జాబితాను విడుదల చేయడానికి రక్షణ దళాలు సన్నాహాలు చేశాయన్నారు. దీనితో 411 రక్షణ సంబంధిత వస్తువులను స్థానికంగా కూడా కొనుగోలు చేయవచ్చువచ్చు న్నారు.

# అంగన్‌వాడీలపై సమీక్ష..

**అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలు**



తాడేపల్లి: మహిళా, శిశు సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ సమావేశంలో అంగన్‌వాడీలపై ముఖ్యమంత్రి సమీక్షించారు.బాలింతలు, గర్భవతుల్లో రక్తహీనత, చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా నిర్దేశించుకున్న ప్రమాణాలతో అంగన్‌వాడీల ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. దీన్ని పర్యవేక్షించడానికి ప్రత్యేక యాప్‌లు రూపకల్పన చేయాలని, తద్వారా సుస్థిర ప్రగతి లక్ష్యాలను సాధించవచ్చని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల్లో పిల్లలకు ఇచ్చే ఆహారంలో క్వాలిటీ, కచ్చితమైన క్వాంటిటీ ఉండాలన్నారు. ప్రతిరోజూ నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం ఆహారం అందుతుందా? లేదా? అన్నదానిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. దీనికోసమే దశాబ్దకాలంగా పెండింగ్‌లో ఉన్న సూపర్‌వైజర్ల నియామకాలను ప్రారంభించామని, దురదృష్టవశాత్తూ కోర్టుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారని ప్రస్తావించారు. వీలైనంత త్వరగా ఈ పోస్టుల భర్తీని పూర్తిచేయాలని ఆదేశించారు. అక్టోబరులో నిర్దేశించుకున్న ప్రమాణాల ప్రకారం నూటికి నూరుపాళ్లు క్వాలిటీ, క్వాంటిటీ ఆహారం పిల్లలకు అందాలని పేర్కొన్నారు.అంగన్‌వాడీల్లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సొంత భవనాల్లోనే కాకుండా అద్దె భవనాల్లో నడుస్తున్న అంగన్‌వాడీల్లో కూడా కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈమేరకు కార్యాచరణ సిద్ధంచేసుకోవాలన్న సీఎం..అంగన్‌వాడీల్లో నాడు – నేడు ద్వారా సమగ్రాభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. పాఠశాల విద్యాశాఖతో కలిసి ఈమేరకు కార్యాచరణ చేసుకోవాలన్నారు.అంగన్‌వాడీల రూపురేఖలను సంపూర్ణంగా మార్చాలిఅంగన్‌వాడీల్లో ప్రస్తుత పరిస్థితులు ఏంటి? ఎలాంటి సదుపాయాలు కల్పించుకోవాలి? ఏ రకంగా వాటిని తీర్చిదిద్దాలి? తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రణాళిక తయారు చేసుకోవాలి.విడతల వారీగా ఆ పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి.పిల్లలకు ఇచ్చే ఆహారం పాడవకుండా చూసేందుకు ఎలాంటి విధానాలు అనుసరించాలన్నదానిపై కూడా దృష్టిపెట్టాలి.పిల్లలు రోజూ తీసుకునే పాలు, గుడ్లులాంటివి పాడవకుండా నిల్వచేసే విధానాలపైనా కూడా దృష్టిపెట్టాలి.అంగన్‌వాడీల్లో ప్రతిచోటా ఫ్రిడ్జ్ ఏర్పాటు దిశగా ఆలోచన చేయాలి.స్కూళ్లకు, అంగన్‌వాడీలకు సరఫరాచేసే ఆహారంపై నాణ్యత, పర్యవేక్షణకు మరిన్ని చర్యలు.డిసెంబర్1 నుంచి పౌష్టికాహార పంపిణీ బాధ్యతలను చేపట్టనున్న మార్క్‌ఫెడ్.ప్రత్యేక యాప్ ద్వారా దీని పర్యవేక్షణ.నవంబరు నుంచి నుంచి గుడ్ల పంపిణీపై కూడా యాప్ ద్వారా పర్యవేక్షణ.ఈ ఆహార నాణ్యత బాగుందా? లేదా? అన్నదానిపై కేంద్ర ప్రభుత్వ సంస్థతో థర్డ్ పార్టీ పర్యవేక్షణ.ఈలోగా పంపిణీ అవుతున్న ఆహారం క్వాలిటీపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలని సీఎం ఆదేశం.

క్వాలిటీ, క్వాంటిటీపై యాప్‌ల ద్వారా సమగ్ర పర్యవేక్షణ ఉండాలి.అంగన్‌వాడీల పిల్లల ఆరోగ్య పరిస్థితులపై విలేజి క్లినిక్స్ ద్వారా, ఆశా వర్కర్ల ద్వారా వైద్యాధికారులు పర్యవేక్షణ చేయాలి:సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్ కూడా ఇందులో భాగస్వామ్యం కావాలి:శారీరకంగా బలహీనంగా ఉన్న పిల్లలకు వైద్య సహాయమే కాకుండా, ఆ పిల్లలకు పౌష్టికాహారం మరింత పెంచేలా తగిన ఆలోచనలు చేయాలి.దీనివల్ల రక్తహీనత, శారీరక బలహీనతలను మొదటి దశలోనే నివారించే అవకాశం ఉంటుంది.అంగన్‌వాడీలపై సూపర్‌వైజర్ల పర్యవేక్షణ జియోట్యాగింగ్ చేయాలలి.అంగన్‌వాడీలకు, సూపర్‌వైజర్లకు మొత్తంగా దాదాపు 57వేలమందికి సెల్‌ఫోన్ల పంపిణీ కార్యక్రమాన్నిసీఎం ప్రారంభించారు. గర్భిణీలు, బాలింతలు, 6 సంవత్సరాల లోపు పిల్లలకు అందించే పౌష్టిహారం, ఇతర సేవలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడంతో పాటు, సమగ్రపర్యవేక్షణ కోసం అంగన్‌వాడీ సెంటర్లకు, వర్కింగ్ సూపర్ వైజర్లకు ఈ సెల్‌ఫోన్స్ ప్రభుత్వం అందిస్తుందిగతంలో పిల్లల భోజనానికి నెలకు సుమారురూ.500 కోట్లు ఉండేది, ఈరోజు నెలకు సుమారుగా రూ.1900 కోట్లు ఖర్చుచేస్తున్నాం.విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా శిశు సంక్షేమాలకోసం చాలా పెద్ద ఎఫర్ట్ పెడుతున్నాం.ఇంగ్లిషు మీడియంను చిన్ననాటినుంచే అలవాటు చేయడానికి ఫౌండేషన్ స్కూల్స్, శాటిలైట్ పౌండేషన్ స్కూల్స్ తీసుకువచ్చాం.నాడు – నేడు ద్వారా పూర్తిగా రూపురేఖలు మారుస్తున్నాం.

# కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున ఖర్గే

న్యూ ఢిల్లీ: సోనియా గాంధీ స్థానంలో కాంగ్రెస్ అధ్యక్ష పదవిని చేపట్టబోయేది ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మల్లికార్జున ఖర్గే ఎన్నికయ్యారు. కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాల్లో ఎంపీ శశిథరూర్‌పై ఆయన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో ఖర్గేకు 7,897 ఓట్లు రాగా, శశిథరూర్‌కు వెయ్యి ఓట్లు వచ్చాయి. మరో 416 ఓట్లు అనర్హతకు గురయ్యాయి. ఈనెల 17న ఎన్నికలు జరగ్గా ఇవాళ ఓట్ల లెక్కింపు చేపట్టారు.137 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ చరిత్రలో అధ్యక్ష పదవికి ఆరుసార్లు మాత్రమే ఎన్నిక జరగడం విశేషం. ఈ ఎన్నికల్లో పార్టీ సీనియర్ నేతలు శశి థరూర్?, మల్లిఖార్జున ఖర్గే పోటీపడ్డారు. అయితే, ఈ ఎన్నికల్లో ఖర్గే విజయం సాధించి పార్టీ పగ్గాలు చేపట్టబోతున్నారు.



# సినిమా డైలాగ్‌లు రాజకీయాల్లో పనిచేయవు

**నీకు నువ్వే హీరోవి కావని రుజువు చేసుకున్నావ్**
**రాజకీయాల్లో జగన్ ఎప్పటికీ హీరోనే**
**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై కన్నబాబు విమర్శలు**

కాకినాడ,అక్టోబర్19 వైసీపీ ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలు, ఘాటు వ్యాఖ్యలపై అంతే స్థాయిలో స్పందించారు వైసీపీ నేతలు. మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు పార్టీ సీనియర్ నాయకులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వంపై పవన్ కళ్యాణ్ చేసిన విమర్శలు, ఘాటు వ్యాఖ్యలపై అంతే స్థాయిలో స్పందించారు. వైసిపి నాయకులుపై పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తూ ప్రతి పక్షాలు ఏవిధంగా రాద్ధాంతం సృష్టిస్తున్నాయో చూస్తున్నామన్నారు. సినిమాలో డైలాగ్ లు చెప్పినట్లు రాజకీయాల్లో కుదరవని, ఇక్కడ మీకు టచప్‌లు ఇచ్చేవారు ఎవరూ లేరన్నారు. ఇంతకాలం రహస్యంగా ప్రేమించుకున్న రహస్య ప్రేమికులు ముసుగు ఈరోజు బయట పడిందన్నారు. మీరు హీరోలు అనుకుంటున్నారు అని జనం దృష్టిలో మీరు జీరోలని అన్నారు. రాష్ట్రంలో నిజమైన హీరో జగన్ ఒక్కడేనని అన్నారు. నువ్వు హీరో అనుకుంటున్నావు కానీ చంద్రబాబుకు చెలికత్తె వేషం వేస్తున్నావంటూ కన్నబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. మేము బ్రహ్మనాయుడుని పాలో అవుతాము నువ్వు మాత్రం చంద్రబాబు నాయుడుని పాలో అవ్వని ఎద్దేవా చేశారు. ఈరోజు పవన్ కళ్యాణ్ మాట్లాడిన మాటలు కనీస పరిజ్ఞానం లేని వారు కూడా మాట్లాడని అంత నీచంగా ఉన్నాయన్నారు. వైసిపిలో ఉన్న కాపు ఎమ్మెల్యేలను మీ ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతున్నారని, రెండు లక్షల పుస్తకాలు చదివిన పరిజ్ఞానం ఇదేనా అని ప్రశ్నించారు. మీ భాష ఏంటి అసలు మీకు సంస్కారం ఉందా అని ప్రశ్నించారు. కాపులు గురించి మాట్లాడే అర్హత పవన్ కళ్యాణ్ కు లేదన్నారు. నీ పక్కన కూర్చునే అర్హత కాపులకు లేదా అని అడిగారు. వంగవీటి రంగా గురించి నువ్వు మాట్లాడతావు మరి మాజీ హోం మంత్రి హరిరామజోగయ్య రాసిన పుస్తకంలో రంగా హత్యలో చంద్రబాబు పాత్ర ఉందని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు ను సిఎం చేయడానికి రాజకీయాలు చేస్తున్నారు తప్ప మీరు సిఎం అవడానికి రాజకీయాలు చేయడం లేదన్న ప్రజలకు, తమకు వచ్చిందన్నారు.పవన్ కళ్యాణ్ చంద్రబాబుకి సేవ చెయ్యడానికే జనసేన పార్టీ పెట్టాడని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన పథకాలు అపెందుకే బిజెపి వాళ్ళతో పవన్ కళ్యాణ్ కలిసి వున్నాడన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబుల ముసుగు తొలగిందని, వాళ్ళ మాట బాట ఒకటేనని తెలిపారు. పవన్ కళ్యాణ్ మాటలను పెద్దగా పట్టించుకోవలసిన అవసరం లేదన్నారు. పవన్ కళ్యాణ్ కేవలం చంద్రబాబు కి మసాజ్,మాలిష్ చెయ్యడానికి రాజకీయాలలోకి వచ్చారని వెల్లంపల్లి శ్రీనివాస్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.




# నిరుద్యోగులకు ఎస్‌బిఐ శుభవార్త

**ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల**

అమరావతి,అక్టోబర్19:నిరుద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త తెలిపింది. 1422 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఎస్‌బిఐ వెల్లడించింది. అభ్యర్థులకు ఏపిలోని గుంటూరు, కర్నూలు, విజయవాడ, విశాఖపట్నం.. హైదరాబాద్ సెంటర్లలో రాతపరీక్షలను నిర్వహించనున్నారు. ఆయా పోస్టుల్లో 1400 రెగ్యులర్ ఉద్యోగాలు ఉండగా.. మరో 22 బ్యాక్ లాగ్ లాగ్ ఖాళీలు ఉన్నాయి. అక్టోబర్ 18 నుంచి నవంబర్ 7 వరకు ఆయా ఉద్యోగాలకు అభ్యర్థులు అర్హతను బట్టి దరఖాస్తు చేసుకోవచ్చని ఎస్‌బిఐ సూచించింది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా లేదా వెబ్‌సైట్లలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. ఏదైనా విభాగంలో డిగ్రీ లేదా అందుకు సమానమైన విద్యార్హత కలిగిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. 1422 పోస్టుల్లో అసోం, అరుణాచల్ ప్రదేశ్ , మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాలకు సంబంధించి 300 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మహారాష్ట్ర, గోవాకు 212, రాజస్థాన్‌కు 201, తెలంగాణకు 176, ఒడిశా, పశ్చిమ బెంగాల్, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులకు 175.. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు 175 పోస్టులు రిజర్వ్ చేయబడ్డాయి. ఎస్‌బిఐ ప్రకటించిన సర్కిల్ బేస్డ్ ఆఫీసర్ ఉద్యోగాలకు దరఖాస్తు చేయాలని భావిస్తున్న అభ్యర్థుల వయో పరిమితి 21-30 ఏళ్లుగా ఉండాలి. రిజర్వ్‌డ్ అభ్యర్థులకు వయో పరిమితిలో సడలింపు ఇచ్చారు. అభ్యర్థులు విద్యార్హత పొందిన తర్వాత రెండేళ్ల అనుభవం ఉండాలని నోటిఫికేషన్‌లో అధికారులు పేర్కొన్నారు. మేరకు ఏదైనా కమర్షియల్ లేదా రీజినల్ రూరల్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా పని చేసిన అనుభవం ఉండాలని సూచించారు.




# స్వదేశీ ఆయుధాలతోనే భవిష్యత్ యుద్ధాల్లో గెలుస్తాం : ఆర్మీ చీఫ్

దేశీయ ఆయుధసంపత్తిపై ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్‌పాండే విశ్వాసం వ్యక్తం చేశారు. గుజరాత్ గాంధీనగర్‌లో జరుగుతున్న డిఫెన్స్ ఎక్స్‌పో-2022లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన ఆయుధాలు మిలటరీకి అండగా నిలిచాయని, ఈ ఆయుధ బలంతోనే భవిష్యత్తులో జరిగే యుద్ధంలో విజయం సాధిస్తామని స్పష్టంగా చెప్పగలమన్నారు. దేశీయ సాంకేతికతతో తయారు చేసిన ఆయుధాలు ఫార్వర్డ్ పోస్టుల్లో భాగా పని చేశాయని చెప్పారు. ప్రపంచ మార్కెట్‌లో లభించే ఇతర ఆయుధాల మాదిరిగానే ఇవి కూడా మెరుగైనవన్నారు.రష్యా ? ఉక్రెయిన్ యుద్ధం తమకు గుణపాఠం చెప్పిందన్నారు. సాధ్యమైనంత వరకు ఆయుధ సరఫరా గొలుసుపై ఆధారపడకూదని, స్వావలంభన ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మేక్-1 ప్రాజెక్టుల్లో రెండు, మూడు ప్రాజెక్టులున్నాయని తెలిపారు. వీటిలో లైట్ ట్యాంకులు, సాయుధ వాహనాలు ఉన్నాయని, వీటికి ప్రభుత్వం పాక్షికంగా నిధులు సమకూరుస్తుందని పేర్కొన్నారు. మేక్-2 కేటగిరిలో 43 ప్రాజెక్టులున్నాయని, వీటిలో 187 పరిశ్రమలు పాల్గొంటున్నాయన్నారు. దీని విలువ రూ.27వేలకోట్లు అని, ప్రధానంగా ఇప్రూవ్ ఇంటిలిజెన్స్, నిఘా సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టుపై సైతం దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.




# కర్నూలు జిల్లాలో రెండో రోజు రాహుల్ యాత్ర

**వర్షం పడుతున్నా లెక్కచేయకుండా నడిచిన రాహుల్**
**జోడో యాత్రలో పాల్గొన్న ములుగు ఎమ్మెల్యే సీతక్క**

కర్నూలు,అక్టోబర్19: కర్నూలు జిల్లాలో రెండోరోజు భారత్ జోడో యాత్ర బుధవారం ప్రారంభమైంది. ఉదయం వేళ చాగి గ్రామం నుంచి రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర మొదలుపెట్టారు. ఆదోని డివిజన్ అరెకల్ వరకు 25 కిలోమీటర్లపాటు నడవనున్నారు. తెల్లవారు జామునుంచి ఆదోని ప్రాంతంలో వర్షం కురుస్తోంది. అయితే అనుకున్న సమయం ప్రకారం ఆరున్నర గంటలకు రాహుల్ పాదయాత్ర మొదలుపెట్టారు. భారత్ జోడో యాత్ర మార్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. చాగి గ్రామానికి ఏడు కిలోమీటర్ల వరకు పోలీసులు ఆంక్షలు విధించారు. కార్యకర్తలు రాకుండా అడ్డుకోవడంతో పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. యాత్రకు దూరంగా నిలిపివేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేసారు. తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తున్నా.. రాహుల్ గాంధీ ముందుకు సాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కర్నూలు జిల్లాలో రెండో రోజు బుధవారం కొనసాగుతోంది. ఉదయం ఆదోని మండలం చాగి గ్రామం నుంచి జోడో యాత్ర ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ములుగు కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. రాహుల్ గాంధీ కష్టపడుతోంది దేశం కోసమేనన్నారు. బీజేపీ దేశ ప్రజల మధ్య విషపు మొక్కలు నాటుతోందన్నారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్‌కు అడ్డాఅని ఉప ఎన్నికలో అధికార పార్టీల మధ్య డబ్బుల పోటీ నడుస్తోందని విమర్శించారు.



# సంపాదకీయం

**గురువారం 20-10-2022**

## పొంచి ఉన్న మాంద్యం ముప్పు

ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రమాదకర పరిస్థితుల్లో, ఆర్థిక మాంద్యానికి చేరువులో ఉందని సాక్షాత్తూ వరల్డ్ బ్యాంకే ఆందోళన వ్యక్తం చేసింది. ద్రవ్యోల్బణం, రుణాల భారం, వడ్డీ రేట్లు పెరుగుతుండటం అభివృద్ధి చెందుతున్న దేశాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నట్లు ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ డేవిడ్ మల్పాస్ పేర్కొన్నారు. 2023 ప్రపంచ ఆర్థిక వృద్ధి అంచనాలను 3 శాతం నుంచి ఒకటీ పాయింట్ 9 శాతానికి తగ్గించుకున్నామంటేనే డేంజర్ జోన్‌లోకి వెళుతున్నామని, అదే.. ఆర్థికమాంద్యమని అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల సందర్భంగా ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలపై అప్పుల భారం పెరిగిపోతుండటాన్ని ప్రపంచ బ్యాంక్ ప్రెసిడెంట్ డేవిడ్ మల్పాస్ ప్రత్యేకంగా పట్టిచూపారు. ద్రవ్యోల్బణ సమస్య, వడ్డీ రేట్లు పెరగటం, అభివృద్ధి చెందుతున్న దేశాలకు మూలధన ప్రవాహం తగ్గటం వల్ల పేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ప్రజలు సైతం ఈ పరిణామాలన్నింటినీ గమనిస్తున్నారని, ఈ పరిస్థితుల్లో ఆర్థికమాంద్యం కచ్చితంగా ఏర్పడుతుందని తెలిపారు. వరల్డ్ బ్యాంక్ సెప్టెంబర్ నెల మధ్యలో పబ్లిష్ చేసిన ఒక స్టడీ రిపోర్టును చైనా వార్తా సంస్థ జిన్హువా ప్రస్తావించింది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు ఒకేసారి వడ్డీ రేట్లు పెంచుతాయని ప్రపంచ బ్యాంక్ ఆ రిపోర్టులో హెచ్చరించటాన్ని జిన్హువా గుర్తుచేసింది. వృద్ధి అంచనా కేవలం సున్నా పాయింట్ 5 శాతంగానే ఉంటుందని, దీనివల్ల ప్రపంచం క్రమంగా ఆర్థికమాంద్యంలోకి జారుకోవచ్చని వరల్డ్ బ్యాంక్ తన అధ్యయనంలో పేర్కొనటాన్ని జిన్హువా న్యూస్ రిపోర్ట్ చేసింది. వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ డేవిడ్ మల్పాస్ వ్యాఖ్యల విషయానికొస్తే.. ప్రపంచ దేశాల జనాభా వృద్ధి ఏటా ఒకటీ పాయింట్ ఒకటి శాతంగా నమోదవుతోందని అంచనా వేశారు. జిన్హువా వార్తా సంస్థ ప్రతినిధి అడిగిన ఒక ప్రశ్నకు డేవిడ్ మల్పాస్ సమాధానమిస్తూ ప్రపంచ వృద్ధి అంచనాలను ఇంకా తగ్గించుకుంటూ పోతున్నామంటే ప్రజలు మరింత వెనకడుగు వేస్తున్నారే అర్థమని కుండబద్దలు కొట్టారు. 1990ల దశకం నుంచి ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న పేదరిక నిర్మూలన ప్రయత్నాలకు కొవిడ్-19 మహమ్మారితో పెద్ద గండి పడినట్లు ఇటీవలి ప్రపంచ బ్యాంక్ నివేదిక గుర్తించటాన్ని డేవిడ్ మల్పాస్ నిదర్శనంగా చూపారు. కరోనా వల్ల 2020లో దాదాపు 70 మిలియన్ల మంది ప్రజలు పేదరికం నుంచి అత్యంత పేదరికంలోకి జారుకున్నారని, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కారణంగా వాళ్ల పరిస్థితి పెనం మీద నుంచి పొయిలోకి పడ్డట్లయిందని చెప్పారు. పావర్టీ అండ్ షేర్డ్ ప్రాస్పరిటీ అనే పేరుతో విడుదల చేసిన వరల్డ్ బ్యాంక్ రిపోర్టు.. 2020లో ప్రపంచ మధ్యస్థ ఆదాయం 4 శాతం పడిపోయినట్లు పేర్కొంది. ప్రపంచ మధ్యస్థ ఆదాయ గణన 1990లో ప్రారంభం కాగా మధ్యస్థ ఆదాయం పడిపోవటం ఇదే తొలిసారి. ఈ పరిస్థితుల్లో ఆర్థిక మాంద్యం వస్తే గ్లోబల్ మీడియన్ ఇన్ కం మరీ దిగజారుతుంది. ఫలితంగా.. మధ్యస్థ ఆదాయ స్థాయికి దిగువన ఉన్నవాళ్లు ఇంకా కిందికి పతనం కావాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రపంచంలోని మెజారిటీ మూలధనం.. అభివృద్ధిలో అగ్ర భాగంలో ఉన్న అధునాధన ఆర్థిక వ్యవస్థల్లోనే కేంద్రీకృతమై ఉండటం సరికాదనే అభిప్రాయాన్ని వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ డేవిడ్ మల్పాస్ వ్యక్తం చేశారు. ఈ మూలధనం కొత్త వ్యాపారాల్లోకి మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల్లోకి ప్రవహించటమే పరిష్కారమని చెప్పారు. ప్రపంచ దేశాలు పరిష్కరించుకోవాల్సిన అంశాల్లో ఇది కూడా ఒకటని అన్నారు. ఆధునిక ప్రభుత్వాలు ఈ దిశగా ఆర్థిక, ద్రవ్య విధానాలను మార్చుకుంటే సరిపోతుందని సూచించారు. ఆధునిక దేశాల నుంచి ఇతర దేశాలు కఠిన సవాళ్లు ఎదుర్కొంటున్నాయని, ఈ వాతావరణం తీవ్ర ప్రభావాల్ని చూపుతోందని, అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రమాదకరంగా మారుతోందని వరల్డ్ బ్యాంక్ ప్రెసిడెంట్ డేవిడ్ మల్పాస్ తేల్చిచెప్పారు. ఇవే పరిస్థితులు, పోకడలు 2023లోను మరియు 2024లోనూ కొనసాగే అవకాశం ఉందని ఆందోళన వెలిబుచ్చారు.

## కమలానికి దూరమై... సైకిల్ కు దగ్గరై...

### జనసేనాని అడుగులు..

విజయవాడ, అక్టోబరు 19, ఆంధ్రప్రదేశ్ రాజకీయం రోజురోజుకు వేడెక్కుతోంది. బీజేపీతో కొనసాగుతున్న పొత్తును వదులుకుని జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీతో జట్టు కడతారా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2024 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూసుకుంటానని గతంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన సమయంలోనే తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకుంటారనే ప్రచారం జరిగింది. కానీ ఆ ప్రచారంపై పవన్ కళ్యాణ్ స్పందించలేదు. బీజేపీతో పొత్తులో ఉన్నప్పటికి రెండు పార్టీల మధ్య సమన్వయం లోపం తీవ్రంగా కనిపిస్తోందని, బీజేపీ ఆంధ్రప్రదేశ్ నాయకుల వైఖరిపై పవన్ కళ్యాణ్ గుస్సాగా ఉన్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో విశాఖపట్టణంలో తాజాగా జరిగిన సంఘటనతో పవన్ కళ్యాణ్ తన రాజకీయ వ్యూహ్యాన్ని ఒక్కసారిగా మార్చేశారు. వైసీపీ అరాచకాలను సాగనివ్వనని గట్టిగా కౌంటరివ్వడంతో పాటు.. వైసీపీ అధికారంలోకి రాకుండా చూస్తానని సవాలు విసిరారు. దీంతో ఇక ముసుగులో గుద్దులాట లేకుండా డైరెక్ట్ గా తన కార్యాచరణను అమలు చేసేయాలని జనసేనాని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో పవన్ కళ్యాణ్ విజయవాడలో అక్టోబర్ 18వ తేదీ మంగళవారం సమావేశమయ్యారు. ఈ సమావేశంపై ఎన్నికల్లో పొత్తుల విషయం ప్రస్తావించలేదని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్ని పార్టీలను ఐక్యం చేసే అంశంపైనే చర్చించినట్లు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ చెప్పినప్పటికి, రాజకీయాంశాలు ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఒంటిరిగా పోటీచేస్తే అధికారంలోకి వచ్చే అవకాశాలు తక్కువని గ్రహించిన జనసేనాని, బీజేపీకి రాష్ట్రంలో పెద్ద బలం లేకపోవడంతో తన లక్ష్యం నెరవేరాలంటే బీజేపీ, టీడీపీతో కలిసి పనిచేయాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికిప్పుడు తెలుగుదేశం పార్టీతో కలిసేందుకు బీజేపీ సిద్ధంగా లేనట్లు తెలుస్తోంది. గతంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీపై ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చంద్రబాబు నాయుడు వ్యవహరించిన తీరు కారణంగా చంద్రబాబునాయుడుని బీజేపీ దూరం పెట్టింది. అయితే ఎన్నికలు సమీపించే కొద్దీ రాజకీయాల్లో ఏదైనా జరగవచ్చు. చంద్రబాబు నాయుడు మాత్రం గత వైరాన్ని పక్కన పెట్టి బీజేపీతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి బీజేపీ మాత్రం సిద్ధంగా లేదు. 2014 ఎన్నికల సమయంలో బీజేపీ, తెలుగుదేశం పార్టీ కలిసి ఎన్నికల్లో పోటీచేశాయి. అప్పుడు జనసేన పోటీచేయనప్పటికి తెలుగుదేశం, బీజేపీ కూటమికి మద్దతు ప్రకటించి ప్రచారం చేశారు. ఆతర్వాత ప్రత్యేక హోదా విషయంలో బీజేపీతో విబేధించి పవన్ కళ్యాణ్ కమలం పార్టీకి దూరమయ్యారు. అదే సమయంలో ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి విషయంలో తలెత్తిన పొరపచ్చాలతో చంద్రబాబునాయుడు, బీజేపీ మధ్య పొత్తుకు బ్రేక్ పడింది. దీంతో కేంద్రంలో మంత్రిగా ఉన్న టీడీపీ ఎంపీలు రాజీనామా చేయడంతో పాటు, రాష్ట్రంలో బీజేపీ నుంచి మంత్రులుగా ఉన్న దివంగత పైడికొండల మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్ కూడా రాజీనామా చేశారు. 2019 ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన వేర్వేరుగా పోటీచేయగా.. మూడు పార్టీలు ఘోర పరజాయాన్ని చవి చూశాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీచేసిన రెండు స్థానాల్లోనూ ఓడిపోయారు. తెలుగుదేశం పార్టీ కేవలం 23 స్థానాల్లో గెలుపొందగా, బీజేపీ ఖాతా తెరవలేదు. 2019 ఎన్నికల తర్వాత జనసేనాని పవన్ కళ్యాణ్ మరోసారి బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. మొదట్లో ఇరు పార్టీల నేతలు సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఆ తర్వాత ఇరు పార్టీల మధ్య సమన్వయ లోపం తీవ్రంగా కనిపించింది. దీంతో వచ్చే ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడానికి తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టుకోవడం ఒకటే మార్గమని జనసేనాని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎన్నికల పొత్తుల అంశం ఎన్నికల సమయం దగ్గరపడినప్పుడు అధికారికంగా వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఎన్నికలు సమీపించే సమయానికి బీజేపీని కూడా తమ కూటమిలో చేర్చుకుని, 2024 ఎన్నికల్లో జనసేన, టీడీపీ, బీజేపీ కలిసి పోటీచేయాలనే ఆలోచనలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఉన్నట్లు రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే దీనికి బీజేపీ మాత్రం సానుకూలంగా ఉన్నట్లు కనబడటం లేదు. ఒక వేళ జనసేనాని బీజేపీకి కటీఫ్ చెప్పి, టీడీపీతో జట్టుకడితే బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచిచూడాల్సి ఉంది.

## లాభాలు పండిస్తున్న సీతాఫలాలు



ఏలూరు, అక్టోబరు 19, మండలంలోని ఊనగట్ల, అమ్ముగుంట, చిక్కాల, చిక్కాలపాలెం గ్రామాలు సీతా ఫలాలకు ప్రసిద్ధి. మెట్ట ప్రాంత గ్రామాల్లోని గరువు భూముల్లో రైతులు ఈ తోటలను విస్తారంగా పెంచుతారు. ఏటా అక్టోబర్‌లో కాపునకు కొచ్చే సీతాఫలాలను మండలంలోని అమ్ముగుంట, చిక్కాల కేంద్రాలుగా జిల్లాలోని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. మండలంలో పండే సీతాఫలాలు రుచిగా ఉంటాయి. అందుకే డిమాండ్ కూడా ఎక్కువ. వీటిని కొనుగోలు చేయడానికి భీమవరం, తణుకు, విజయవాడ, ఏలూరు సహా పరిసర పట్టణ ప్రాంతాల నుంచి వ్యాపారస్తులు ఈ సీజన్‌లో రోజూ ఊనగట్ల, చిక్కాల వస్తారు. రైతులు తమ పొలాల్లో కాసిన సీతాఫలాలను మార్కెట్‌లకు తీసుకొచ్చి వారికి విక్రయిస్తారు. పెద్ద వ్యాపారులు రోజు రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షల మేర లావాదేవీలు జరుపుతారు. ఇక చిల్లర వ్యాపారులు కూడా ఈ రెండు చోట్లా సీతాఫలాలను కొనుగోలు చేసి కొవ్వూరు, నిడదవోలు పరిసర గ్రామాల్లో విక్రయిస్తూ ఆదాయాన్ని ఆర్జిస్తారు. వర్షాల వల్ల ఈ ఏడాది సీతాఫలాల దిగుబడి ఆశాజనకంగానే ఉంది. వాతావరణ పరిస్థితులు కారణంగా కాయలన్నీ దాదాపు ఒకేసారి పక్వానికి రావడంతో వాటిని ఒబ్బిడి చేసుకోలేక రైతులు ఇబ్బందులు పడ్డారు. కొంత మేర కాయలు వర్షానికి దెబ్బతిన్నాయని పలువురు రైతులు తెలిపారు. అయితే ఏటా ఈ పరిస్థితి ఉండదని చెబుతున్నారు. వంద సీతాఫలాలను రైతుల వద్ద నుంచి రూ.2,000 నుంచి రూ.2,500 రేటుకు కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులు రిటైల్‌గా రూ.3,000 నుంచి రూ.4,000 రేటుకు అవకాశాన్ని బట్టి, కాయల సైజును బట్టి విక్రయిస్తున్నారు. ఈ ఏడాది సీతాఫలాల ధరలు ఆశాజనకంగా ఉండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చాగల్లు మండలంలోని సుమారు రెండు వేల ఎకరాల విస్తీర్ణంలో సీతాఫలాల తోటలు ఉన్నాయని రైతులు చెబుతున్నారు. రైతులు తమ పొలాల్లో పండిన కాయలను కోసి సైకిళ్లు, మోటారు సైకిళ్లపై తీసుకొచ్చి వ్యాపారులకు విక్రయిస్తారు. వ్యాపారస్తులు తాము కొనుగోలు చేసిన కాయలను మినీ వ్యాన్‌లపై పట్టణాలకు తరలించి అక్కడ అమ్ముకుంటారు.

## కాంగ్రెస్ కు ఊపిరి వస్తుందా...

కర్నూలు, అక్టోబరు 19, వచ్చే ఎన్నికల్లో ఏపీలో రాష్ట్ర రాజధాని అంశమే ప్రధానంగా ఉంటుందని నిన్నటి వరకు అందరూ భావించారు. కానీ ఇప్పుడు మరో అంశం కూడా మళ్లీ తెరమీదకు రాబోతోంది. ప్రాంతీయ పార్టీలన్నీ రాజధానినే నమ్ముకుంటే జాతీయపార్టీ కాంగ్రెస్ మాత్రం రెండు అంశాలపై ప్రజల్లోకి రావాలనుకుంటోంది. ఈ దెబ్బతో ఇటు రాష్ట్రం అటు కేంద్రంలో పాగా వేయాలని చూస్తోంది. మరి ఈ జోడో ప్లాన్ ఎంతవరకు వర్క్ అవుతుంది ?ఇప్పుడిదే లేటెస్ట్ హాట్ టాపిక్. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ జోడో యాత్ర ఆ పార్టీకి ఎలాంటి లాభం చేకూర్చుతుందో తెలియదు కానీ పార్టీ శ్రేణుల్లో మాత్రం కాస్తంత జోష్‌నైతే నింపుతోంది. ముఖ్యంగా ఏపీలో అడ్రస్ లేకుండా పోయిన పార్టీకి మళ్లీ జీవం పోసినట్లైంది. రాహుల్ గాంధీ జోడో యాత్ర ఇటు తెలంగాణ అటు ఏపీని రెండింటిని కలుపుతూ సాగుతోంది. కర్నూలుజిల్లాలో సాగుతోన్న జోడో యాత్ర సందర్భంగా ఆపార్టీ సీనియర్ నేత జైరాంరమేష్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ప్రత్యేక హోదా గురించి మళ్లీ ఆయన మాట్లాడటంతో కాంగ్రెస్ ఎలాంటి వ్యూహంతో వచ్చే ఎన్నికల్లో ముందుకు వెళ్లబోతోంది అన్నదానిపై క్లారిటీ వచ్చేసిందంటున్నారు రాజకీయవిశ్లేషకులు. ప్రస్తుతం ఏపీలో రాజధాని అంశం కాకరేపుతోంది. ప్రాంతీయ పార్టీలు టిడిపి, జనసేనతోపాటు జాతీయపార్టీ బీజేపీ కూడా ఈ అంశాన్నే ఆసరాగా చేసుకొని అధికారంలోకి రావాలని భావిస్తున్నాయి. అందుకే మూడు పార్టీలు ఏకమై అధికారపార్టీతో వచ్చే ఎన్నికల్లో పోరుకి సిద్ధమవుతున్నాయి. ఈ తరుణంలో జైరాం రమేష్ వ్యాఖ్యలతో మళ్లీ హస్తం ప్రత్యేకహోదాని తెర మీదకు తెస్తోంది. బీజేపీని ఇటు తెలంగాణ అటు ఏపీ రెండింటిలోనూ దెబ్బతీయాలంటే ఆపార్టీ తెలుగు ప్రజలకు చేసిన మోసాల గురించి చెప్పాలని ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే జైరాం రమేష్ ప్రత్యేక హోదా విషయంలో బీజేపీతోపాటు వెంకయ్యనాయుడు కూడా ఏపీ ప్రజలను నిండా ముంచేశారని గుర్తు చేశారు. అంతేకాదు ఏపీకి ప్రత్యేకహోదా ఇచ్చే విషయంలో కాంగ్రెస్ ఇప్పటికీ కట్టుబడే ఉందన్న విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు. ఏపీలో పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉందని అందరిది ఒక దారి అయితే కాంగ్రెస్ పార్టీది మరోదారి అన్నట్లుగా తయారైంది. ప్రత్యేక హోదా అంశంపై ఏపీ ప్రజలు చర్చించుకుంటున్నారా? అది గత ఎన్నికల్లోనే ప్రచార అస్త్రంగా ఉపయోగపడింది. దాన్ని ఏ మేరకు క్యాష్ చేసుకోవాలో అంత చేసుకోని అధికారంలోకి వచ్చింది వైసీపి. అటు టీడీపీ కూడా రెండు నాలుకల ధోరణి అవలంభించి చాలా నష్టపోయిందని అనుకుంటున్నారు. ఇక బీజేపీ అయితే ప్రత్యేకహోదా అంశమే ఎత్తడంలేదు. కానీ ఇప్పుడు ప్రత్యేక హోదాపై అటు వైసీపీ కానీ ఇటు టీడీపీ కానీ, బీజేపీ కానీ, జనసేన కానీ, వామపక్షాలు కూడా మాట్లాడంలేదు. అరిగిపోయిన రికార్డుల తయారైంది ప్రత్యేక హోదా అంశం అని ఏపీ ప్రజలు అనుకుంటున్న తరుణంలో జైరాం రమేష్ వ్యాఖ్యలు చర్చనీయాంశం అవుతున్నాయి. రాజధాని మీద అంతా హడావుడి జరుగుతోంది. మరోవైపు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని జనసేన,

టీడీపీ చేతులు కలుపుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ వైఖరి అందర్ని విస్మయానికి గురిచేస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో జోడో యాత్రలో తెలంగాణ ప్రజలకు రాహుల్ గాంధీ స్పష్టంగా వివరణ ఇస్తారని కూడా ఆయన చెప్పడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రస్తుతం తెలంగాణలో కూడా కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. రేవంత్ రెడ్డితో ఉన్న అభిప్రాయాల భేదాల కారణంగా చాలామంది సీనియర్లు పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఢిల్లీ పెద్దలు ఎంతగా సర్ది చెప్పే ప్రయత్నం చేస్తున్నా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో తెలంగాణలో సాగనున్న జోడోయాత్రలో పార్టీలోని అంతర్గత కలహాలకు ఫుల్ స్టాప్ పడబోతోందన్న టాక్ వినిపిస్తోంది. కేంద్రంలో తిరిగి అధికారంలోకి రావాలంటే తెలుగు రాష్ట్రాలు కీలకమని ఆపార్టీ సీనియర్ నేత జైయరాం రమేష్ ఇప్పటికే స్పష్టం చేశారు. అందుకే ఇప్పుడు ఏపీలో ప్రత్యేకహోదా, రాజధాని అంశాలను రెండింటిని ప్రజల్లోకి తీసుకెళ్లి అధికారాన్ని అందుకోవాలని తహతహలాడుతోంది. తెలంగాణ కూడా కాంగ్రెస్ వల్లే వచ్చిందన్న విషయాన్ని గుర్తు చేస్తూనే అధికార టీఆర్ ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బీజేపీ వల్ల జరిగే నష్టాలను వివరంగా ప్రజల ముందుంచి తెలంగాణని హస్తం గతం చేసుకోవాలనుకుంటోంది.

## దుర్గమ్మకు 16 కోట్ల ఆదాయం

విజయవాడ, అక్టోబరు 19, దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించిన దసరా ఉత్సవాల్లో రూ.16 కోట్ల మేర ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ భ్రమరాంబ తెలిపారు. ఇంద్రకీలాద్రి మహా మండపం ఆరో అంతస్తులో ఆమె సోమవారం విలేకరులకు ఉత్సవ ఆదాయ వ్యయాలను వివరించారు. హుండీ కానుకల ద్వారా రూ.9.11 కోట్లు, దర్శన టికెట్ల ద్వారా రూ.2.50 కోట్లు, ప్రసాదాల విక్రయాలతో రూ.2.48 కోట్లు, ఆర్జిత సేవల టికెట్ల ద్వారా రూ.1.03 కోట్లు, తలనీలాల ద్వారా రూ.20 లక్షలు, విరాళాలు ఇతరత్రా కలిపి రూ.16 కోట్ల ఆదాయం సమకూరిందని వివరించారు. ఉత్సవాల ఏర్పాట్లు, ప్రొవిజన్స్, ఇతర ఖర్చులకు రూ.10.50 కోట్ల మేర వెచ్చించామని తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ స్థానాచార్య విష్ణుభట్ల శివప్రసాద్‌శర్మ, వైదిక కమిటీ సభ్యుడు రంగావజ్ఝల శ్రీనివాసశాస్త్రి, ఈఈలు కోటేశ్వరరావు, రమా పాల్గొన్నారు. ఈ నెల 26 నుంచి నవంబర్ 23వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై కార్తిక మాసోత్సవాలను వైభవంగా నిర్వహి స్తామని ఈఓ భ్రమరాంబ తెలిపారు. 23వ తేదీన ధనత్రయోదశి సందర్భంగా మహాలక్ష్మి యాగం, 24న దీపావళి సందర్భంగా అమ్మవారి ప్రధాన ఆలయంలో ధనలక్ష్మి పూజ, సాయంత్రం ఏడు గంటలకు ఆలయ ప్రాంగణంలో దీపావళి వేడుకలు నిర్వహిస్తామన్నారు. 25వ తేదీ సూర్యగ్రహణం నేపథ్యంలో ఉదయం 11 గంటలకు ఆలయాన్ని మూసివేసి, 26 ఉదయం ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు భక్తులను అమ్మవారి దర్శనానికి అనుమతిస్తామన్నారు. నవంబర్ ఎనిమిదో తేదీన చంద్రగ్రహణం సందర్భంగా ఉదయం ఎనిమిది గంటలకు అమ్మవారి ఆలయంతో పాటు ఉపాలయాలను మూసివేసి మరుసటిరోజు ఉదయం పూజల అనంతరం అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతిస్తారు. నవంబర్ నాలుగో తేదీ నుంచి భవానీ మండల దీక్షలు, 24వ తేదీ నుంచి అర్ధమండల దీక్షలు ప్రారంభమవుతాయని ఈఓ తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ నుంచి భవానీ దీక్ష విరమణలు ప్రారంభమై 19వ తేదీ పూర్ణాహుతితో ముగుస్తాయని పేర్కొన్నారు. డిసెంబర్ ఏడో తేదీన సత్యనారాయణపురం రామకోటి నుంచి కలశజ్యోతుల మహోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు.



## 27 వేలకు చేరిన ఎర్రబంగారం

గుంటూరు, అక్టోబరు 19, మిరప రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. నల్లతామరతో సహా తెగుళ్ల ప్రభావం ఈసారి పెద్దగా లేకపోవడం.. గతేడాది కంటే మిన్నగా దిగుబడులొచ్చే అవకాశం ఉండటం, మార్కెట్‌లో రికార్డు స్థాయి ధర పలుకుతుండటంతో రైతుల్లో ఉత్సాహం ఉరకలేస్తోంది. రాష్ట్రంలో మిరప సాధారణ విస్తీర్ణం 3.62 లక్షల ఎకరాలు కాగా.. గతేడాది రికార్డు స్థాయిలో 5.12 లక్షల ఎకరాల్లో సాగైంది. పూతకొచ్చే దశలో విరుచుకుపడిన నల్లతామరకు తోడు అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బతీశాయి. ఫలితంగా 60?70 శాతం పంట దెబ్బతినగా, హెక్టార్‌కు 20 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. దీంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం తగ్గుతుందని భావించారు. కానీ.. ఈ ఏడాది రికార్డు స్థాయిలో పంట సాగవుతోంది. ఈ ఏడాది సాగు లక్ష్యం 3.95 లక్షల ఎకరాలు కాగా.. 5.55 లక్షల ఎకరాల్లో రైతులు మిరప సాగు చేస్తున్నారు. నల్లతామర పురుగు ప్రభావంతో గతేడాది తీవ్రంగా నష్టపోయిన మిరప రైతులకు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో విత్తు నుంచీ ప్రభుత్వం అండగా నిలిచింది. నాణ్యమైన మిరప నారును అందుబాటులో ఉంచడంతోపాటు నల్లతామరను ఎదుర్కొనేందుకు వైఎస్సార్ ఉద్యాన వర్సిటీ రూపొందించిన ప్రోటోకాల్‌పై ఆర్బీకే స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించింది. ప్రత్యేక పోస్టర్లు, హోర్డింగ్‌లతో పాటు కరపత్రాలు ముద్రించి వలంటీర్ల ద్వారా రైతులకు పంపిణీ చేయించింది. మిరప ఎక్కువగా సాగయ్యే ప్రాంతాల్లో శాస్త్రవేత్తలు తోట బడులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. వీడియో, ఆడియో సందేశాలతో వాట్సాప్ గ్రూపుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం పంట పూత దశకు చేరుకోగా.. ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా ఎక్కడా నల్లతామరతో పాటు ఇతర తెగుళ్ల జాడ కనిపించలేదు. ఫలితంగా దిగుబడులు కూడా ఈసారి గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. గతేడాది హెక్టార్‌కు 20 క్వింటాళ్లు రావడం గగనంగా మారగా.. ఈ ఏడాది హెక్టార్‌కు 40?50 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. 2020?21లో క్వింటాల్ రూ.13 వేలు పలికిన ఎండు మిర్చి 2021?22లో ఏకంగా రికార్డు స్థాయిలో గరిష్టంగా రూ.27 వేల వరకు పలికింది. ప్రస్తుతం సాధారణ మిరప రకాలు రూ.23 వేల నుంచి రూ.25 వేల వరకు పలుకుతుండగా.. బాడిగ, 341 రకాలు రూ.27,500 వరకు పలుకుతున్నాయి. అంతర్జాతీయంగా ప్రస్తుతమున్న డిమాండ్ కొనసాగి.. ఎగుమతులు ఊపందుకుంటే ధరలు ఇదే రీతిలో కొనసాగే అవకాశాలుంటాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## నెల్లూరు జిల్లా కేంద్రంలో రాజకీయ ఘర్షణలు

నెల్లూరు నెల్లూరు జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. టిడిపి,వైసిపి లీడర్స్ పరస్పర దాడులు చేసుకుంటే కేసులు పెట్టుకుంటున్నారు. వైసిపి లీడర్స్ రౌడీయిజం,దాడులు చేస్తు తప్పుడు కేసులు పెడుతున్నారని టిడిపి లీడర్స్ ఆరోపిస్తున్నారు. సోషల్ మీడియాల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని అసభ్యంగ తిడుతూ టిడిపి లీడర్స్ దాడులు చేస్తున్నారని వైసిపి ఫిర్యాదు చేసింది. టిడిపి నేతఅజీజ్, వైసిపి నేత కోటంరెడ్డిల మధ్య పొలిటికల్ వార్ ముదిరింది. కేసులు, కౌంటర్ కేసులతో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో టెన్షన్ నెలకొంది. టిడిపి, వైసిపి పార్టీలు అధిపత్యం కోసం జరుగుతున్న వార్ లో కత్తిపోట్లు, రక్తగాయాలు, ఎస్సీ,ఎస్టీ కేసులు సాధారణమయిపోయాయి.

## ప్రేమికుల ఆత్మహత్య

విశాఖపట్నం విశాఖ లో దారుణం చోటు చేసుకుంది. ప్రేమ జంట ఆత్మ హత్య చేసుకుంది. స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గొల్లల పాలెం లో వున్న ఒక లాడ్జ్ లో ఈ జంట ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నారు. ఇద్దరూ శ్రీకాకుళం జిల్లా కి చెందిన వారుగా తెలుస్తోంది. శ్రీకాకుళం జిల్లా లో మారు మూల సమీప గ్రామాలు కీ చెందిన ఇద్దరూ తమ సర్టిఫికెట్స్ కోసం శ్రీకాకుళం వెళ్ళు తున్నమని చెప్పి విశాఖ చేరుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు. టూ టౌన్ పోలీస్ లు మృత దేహాలను కేజీహెచ్ మార్చ్యురి కి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 14 అసెంబ్లీ 2 పార్లమెంటు సీట్లలో జనసేన పోటీ?

విజయవాడ అక్టోబర్ 19 ;వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 14 అసెంబ్లీ 2 పార్లమెంటు సీట్లలో పోటీ చేయబోతున్నట్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారు. పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో పవన్ మాట్లాడుతూ తెలంగాణా ఎన్నికల్లో 7 నుండి 14 అసెంబ్లీ సీట్లలో పోటీచేయాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అయితే పోటీ చేయబోయే సీట్ల సంఖ్యపై నేతలు కార్యకర్తలు తమ అభిప్రాయాలను చెప్పాలని కోరారు. అయితే పవన్ తాజాగా ప్రకటించిన సీట్ల సంఖ్య గతంలో ప్రకటించిన సీట్లలో సగం కూడా లేవు.గతంలో ఒకసారి మీడియా సమావేశంలో మాట్లాడినపుడు ఒంటరిగా పోటీ చేసినా 30 నియోజకవర్గాల్లో గెలిచేంత సత్తా జనసేనకు ఉందని పవన్ చెప్పారు. పవన్ మాటలు విన్నవాళ్ళు నిజమేనేమో అని అనుకున్నారు. తీరాచూస్తే ఇపుడు ఆ సంఖ్యను 14సీట్లకు పవనే తగ్గించేశారు. మరి మిగిలిన 16 సీట్లు ఏమైనట్లు ? ఇక్కడే పవన్ లెక్కలమీద జనాల్లో నమ్మకం పోతోంది. రెండు రోజుల క్రితం చెప్పిన మాటలు కూడా పవన్ కు గుర్తుండదు.అందుకనే ప్రతి మీటింగులోను పవన్ నోటికొచ్చిందేదో చెప్పేస్తుంటారని అభిప్రాయం జనాల్లో పెరిగిపోతోంది. అసలు తెలంగాణాలో జనసేనకు ఏమాత్రం బలముందో ఎవరికీ తెలీదు. తమ బలాన్ని పరీక్షించుకునేందుకు ఉపఎన్నికల రూపంలో వచ్చిన అవకాశాలను పవన్ జారవిడుచుకుంటున్నారు. ఇపుడు మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీచేయాలని జనసేన నేతలు ఎంత చెప్పినా పవన్ అంగీకరించలేదు. మునుగోడులో జనసేన పోటీ చేసుంటే తన పరిస్ధితి ఏమిటో తెలిసేది.పవన్ వైఖరి చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేస్తారని ఎవరు అనుకోవటం లేదు. ఎందుకంటే రోజుకోమాట చెప్పే పవన్ యూటర్న్ తీసుకునే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ఏపీలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందంటారు. క్షేత్రస్ధాయిలో పార్టీకి అసలు బలమే లేనపుడు ఏకంగా అధికారంలోకి ఎలా వచ్చేస్తామని అనుకుంటున్నారో పవన్ కే తెలియాలి. ఏపీ పరిస్ధితే ఇలాగుంటే ఇక తెలంగాణా సంగతి చెప్పాల్సిన అవసరమే లేదు.

# పవన్ బ్యాలెన్స్ తప్పారా...

విజయవాడ, అక్టోబరు 19, నసేన అధినేత పవన్ కల్యాణ్ లో ఎన్నడూ లేని ఆగ్రహం కనిపించింది. వైసీపీ ట్రాప్ లో పడిపోయినట్లే అనిపిస్తుంది. రెచ్చిపోయి ఇష్టమొచ్చినట్లు ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో కలకలం రేపాయి. ఆయన పార్టీలో నేత కాదు. ఒక పార్టీకి అధినేత. ఒక పార్టీని నడపాల్సిన లీడర్. ఆయనను అనుసరించే క్యాడర్ పనిచేస్తుంది. అలాంటి పవన్ కల్యాణ్ బ్యాలన్స్ తప్పి పోయారనిపిస్తుంది. అసభ్యకరమైన పదాలు ఆయన నోటి నుంచి వెలువడటంతో పార్టీనేతలే విస్తుపోవాల్సి వచ్చింది వైసీపీ నేతలు రెచ్చగొట్టొచ్చు. వ్యక్తిగత దూషణలకు దిగొచ్చు. ఆ విమర్శలకు పార్టీ నేతల చేత సమాధానం చెప్పొచ్చు. వైసీపీ నేతలు వ్యక్తిగతంగా తిట్టినంత మాత్రాన ఆయనకున్న ఇమేజ్ ఏమాత్రం తగ్గుముఖం పట్టదు. కానీ పార్టీ అధినేత బ్యాలన్స్ తప్పి నోరు జారితే తర్వాత సమాధానం చెప్పుకునే వారు పార్టీలోనే ఉండరు. అనంతరం చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకున్నా ఫలితం ఉండదు. వైసీపీ నేతలకు వార్నింగ్ ఇవ్వొచ్చు. వారి రెచ్చగొట్టే చర్యలను ఖండించొచ్చు. కానీ ఒక పార్టీ అధినేతగా సంయమనం పాటించాలి. మౌనంగా ఉంటే కొంత సానుభూతి వస్తుంది. అవతలి వాళ్లు రెచ్చిపోయారని, రెచ్చిపోతే ఎవరికి నష్టం అని పార్టీ లోనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. చర్చల్లోనూ పాల్గొనాలని, ఏదైనా అతిగా మాట్లాడితే వెంటనే చెప్పుతీసుకుని కొట్టాలని క్యాడర్ ను రెచ్చగొడితే ఏం ప్రయోజనం ఉంటుందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. పవన్ ప్రసంగాన్ని చూస్తే తన సహనాన్ని కోల్పోయారని పిస్తుంది. . ఒక పార్టీని నడిపించాల్సిన లీడర్. వచ్చే ఎన్నికలలో పోటీ చేసి నెగ్గి అసెంబ్లీకి రావాల్సిన నేత. అలాంటి నేత నోటి నుంచి ఇలాంటి మాటలు రావడం దురదృష్టకరం. పార్టీ అధినేతలంటే సంయమనం ఉండాలి. అది వైసీపీ అధినేత జగన్ కావచ్చు. టీడీపీ అధినేత చంద్రబాబు కావచ్చు. కానీ మాట నోరు జారితే అది పార్టీని ప్రజల్లో పలుచన చేస్తుంది. ఈ విషయం పార్టీ నేతలలోనూ చర్చనీయాంశమైంది. రాజకీయంగా కూడా పవన్ చేసిన కామెంట్స్ సంచలనంగా మారాయి.లాస్ట్ పంచ్ చంద్రబాబుదేరాజకీయాల్లో కొన్నిసార్లు వెనక్కు తగ్గొచ్చు. వెనకడుగు వేయవచ్చు. అది ఓటమిగా భావించడం సరికాదు. అల్పుడని, భయపడిపోతున్నాడని ఎవరైనా అనుకోవచ్చు. అంతిమంగా లక్ష్యం అధికారమే. అందులో చంద్రబాబు లాంటి నేతలకు ఎవరూ చెప్పాల్సిన పనిలేదు. ఆయనకు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలుసు. సినిమాలో అదే డైలాగు చెప్పిన పవన్ కల్యాణ్ కు అది తెలియకపోవచ్చు. కానీ చంద్రబాబుకు మాత్రం తెలుసు. రాజకీయ ఎత్తుగడల్లో చంద్రబాబుకు మించిన వారు లేరు. ఆయనను మించిన వ్యూహకర్త లేరు.. 23 స్థానాలకే పరిమితం కావచ్చు. వచ్చే ఎన్నికలలో గెలవలేమన్న ప్రచారాన్ని ముమ్మరంగా ప్రత్యర్థులు చేయొచ్చు. ఒంటరిగా పోటీ చేసి ఎప్పుడూ చంద్రబాబు గెలవలేరని ఎగతాళి చేయొచ్చు. కానీ చంద్రబాబు అవేమీ పట్టించుకోరు. తనకు అంతిమ లక్ష్యం అధికారమే. మళ్లీ మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టాలి. అందుకు ఆయన ఎంతవరకైనా వెనకడుగు వేస్తారు. చంద్రబాబుకు నలభై ఏళ్ల రాజకీయ అనుభవంలో ఎన్నో పాఠాలు నేర్పాయి. వాటి వల్ల కావచ్చు.. లేదంటే స్వయంగా అబ్బిన విద్య కావచ్చు. బాబును మించిన స్ట్రాటజీ మరొకరికి లేదన్నది కూడా ప్రత్యర్థులు కూడా అంగీకరించే అంశం. ఈరోజు జరిగింది కూడా అంతే. పవన్ ను కలిసేందుకు చంద్రబాబుకు ఎటువంటి అహం అడ్డురాలేదు. మెట్టు దిగిరావడానికి ఆయన సంకోచించలేదు. స్వయంగా కలిసేందుకు ఆయన జనసేన అధినేత పవన్ కల్యాణ్ వద్దకు వెళ్లారు. ఐదేళ్ల తర్వాత కలిశారు. అందుకు తగిన సమయం కలిసొచ్చింది. విశాఖలో జరిగిందేందో ఎవరికీ తెలియదు కాని దానిని చంద్రబాబు చక్కగా వినియోగించుకున్నారు. విశాఖలో జరిగిన సంఘటనను చంద్రబాబు తనకు అనుకూలంగా మలచుకున్నారు. బీజేపీని కూడా తన దారికి తెచ్చుకునేందుకు ఇది ఉపయోగపడుతుందని చంద్రబాబు భావించి ఉండవచ్చు. . చంద్రబాబు రాజకీయ ఎత్తుగడలు వేయడంలో దిట్ట. పవన్ కల్యాణ్ తనకు అనుకూలమనే భావన ప్రజల్లోకి చంద్రబాబు పంపగలిగారు. తనతో పొత్తు పెట్టుకోవాల్సిందేనన్న సంఘటన జరిగేంత వరకూ చంద్రబాబు వెయిట్ చేశారు. సరే.. రేపటి ఎన్నికల్లో ఎవరు కలిసినా? ఎవరు విడిగా పోటీ చేసినా? ఫలితం మనం ఇప్పుడే చెప్పలేము కాని, ప్రస్తుతం మాత్రం చంద్రబాబు పై చేయి సాధించినట్లే. చంద్రబాబు గేమ్ మొదలు పెట్టారనుకోవచ్చు. బీజేపీ కలసి రాకపోయినా జనసేన, కమ్యునిస్టులతో కలసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. రేపు పొత్తుల విషయంలో ఎలాంటి తేడాలొచ్చినా అలయన్స్ తప్పనిసరి అని జనసేనను ట్రాప్ లోకి చంద్రబాబు లాగారనే చెప్పవచ్చు. బలవంతంగానైనా ఇక పవన్ కు చంద్రబాబుతో చేతులు కలపక తప్పదు.

## పవన్ శపథాలు ఎంత వరకు వర్క్ అవుట్ అవుతాయి

గుంటూరు, అక్టోబరు 19, ఉగ్రనరసింహుని సన్నిధి సాక్షిగా జనసేన అధినేత యుద్ధం ప్రకటించారు. చావో రేవో తేల్చుకుంటానని శపథం కూడా చేశారు. అధికారంలోకి రాగానే అభివృద్ధి ఆ తర్వాత వైసీపీ గుండాల తాట తీసే పనిలో ఉంటానని ప్రకటించారు. పవన్‌లోని ఆ ఫ్రస్టేషన్‌కి కారణమేంటి ? ఈ ఆగ్రహం అధికారపార్టీకి ఆయుధమా లేదంటే అశనిపాతమా అన్నదే ఇప్పుడు రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది.పవన్ మాటల్లో చేతల్లో ఆవేశం కనిపించడం మాములే. కానీ ఈసారి మాత్రం పక్కాగా డిసైడ్ అయి రంగంలోకి దిగినట్లు కనిపిస్తోంది. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ?లో ఆవేశం కన్నా ఆగ్రహం అంతకుమించిన కసి కనిపించాయి. ముఖ్యంగా వైసీపీలోని కొంత మంది నేతల తీరుపై పవన్ ఉగ్రరూపం చూపించారు. బూతు రాజకీయాలు చేసే వారికి బూతులతో సమాధానం చెప్పాలనుకున్న జనసేన అధినేత కూడా సన్యాసుల్లారా, వెధవల్లారా అని మాట్లాడటమే కాదు యుద్ధానికి రెడీ అని ప్రకటించారు కూడా.ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనకబాటు తనానికి రాజకీయనేతలే కారణమని ఆరోపిస్తూనే కులాలు, మతాల గురించి సరిగ్గా తెలియని వెధవలంతా కులాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు పవన్. పవన్‌కి క్లారిటీ లేదు..పవన?కి రాజకీయం తెలియదు, పవన్‌కి నిబద్ధత లేదు, పవన్ ఓ ప్యాకేజీ స్టార్, మూడు పెళ్లిళ్ల నిత్య పెళ్లికొడుకు, పావలా స్టార్ అన్న వైసీపీ విమర్శలపై తీవ్రంగా స్పందించారు. తాను మూడు పెళ్లిళ్లు చేసుకుంటే మీరు 30మందిని స్టెపినీలుగా ఉంచుకున్నారని ఎద్దేవా చేశారు. తాను విడాకులు తీసుకొని వాళ్లకి కోట్ల రూపాయల భరణం ఇచ్చి మళ్లీ మూడు పెళ్లి చేసుకుంటే మీకొచ్చిన బాధేంటని ప్రశ్నించారు. బీజేపీతో పొత్తుపై వస్తున్న విమర్శలకు కూడా క్లారిటీ ఇచ్చారు. బీజేపీతో స్నేహం ఉన్నా కలిసి పోటీ చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో జనసేన ఏపీలోనే కాదు తెలంగాణలో కూడా బరిలోకి దిగుతుందని ప్రకటించారు. నిన్నటి వరకు సహనం, మంచితనం చూసిన పవన్‌లోని మాస్ యాంగిల్ ఎలా ఉంటుందో ఏపీలోని వైసీపీ గుండాలు, క్రిమినల్స్, ఎమ్మెల్యేలకు చూపిస్తానని హెచ్చరించారు. రాడ్ కి రాడ్ తో, కర్రకి కర్రతోనే బదులిస్తామని ఇక అధికారపార్టీ అంతుచూస్తామని పవన్ యుద్ధానికి సమరసంఖం పూరించారు.జనసేన వ్యూహం, జనసేన దెబ్బ ఎలా ఉంటుందో అధికారపక్షానికి చూపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైసీపీ నిర్వహించే సమావేశాలకు వెళ్లి తప్పుని ప్రశ్నించమని సూచించారు. అధికారపార్టీ నేతలు చేయి చేసుకుంటే చెప్పుతో సమాధానం చెప్పాలని హింట్ ఇస్తూనే మరోవైపు పోలీసులకు కూడా హెచ్చరిక చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అటు వైసీపీ నేతల తాట తీయడమే కాదు ఖాకీల కండకావరాన్ని కూడా తగ్గిస్తానని హెచ్చరించారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చేయడానికి జనసేన సిద్ధంగా ఉందని అయితే ఉద్యోగులు ముందుకు రావడమే కాదు అనుకున్నది సాధించే వరకు పోరాటాన్ని కొనసాగించాలన్నారు. అధికారానికి భయపడో, పార్టీలు ప్రలోభపెడితేనో మధ్యలో పోరాటం నుంచి తప్పుకుంటే మాత్రం జనసేన మద్దతు ఉండదని ముందుగానే స్పష్టం చేశారు.ఏపీలో ఎన్నికలకు దాదాపు రెండేళ్ల సమయం ఉండగానే జనసేన అధినేత యుద్ధానికి సై అని ప్రకటించడం రాజకీయవర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

# వ్యూహాత్మక తప్పిదంలో వైసీపీ

విశాఖపట్టణం, అక్టోబరు 19, పవన్ కల్యాణ్‌ను ఆయన దారిన ఆయనను వదిలేస్తే ఎప్పట్లాగే వశాఖ వచ్చేవారు..జనవాణి నిర్వహించేవారు. తర్వాత వెళ్లిపోయేవారు. ప్రభుత్వంపై విమర్శలు జనవాణి పెట్టినా పెట్టకపోయినాచేస్తారు. కానీ ఆయనను అడ్డుకున్నారు.హోటల్ నుంచి బయట అడుగు పెట్టనివ్వలేదు. ప్రసంగించనివ్వలేదు. దీని వల్ల ఆయన సైలెంట్‌గా ఉన్నారా అంటే అలాంటి చాన్స్ లేదు. ఎంత రచ్చ కావాలో అంత అయింది. పవన్ కల్యాణ్.. జనవాణి నిర్వహించుకుంటే ప్రభుత్వానికి.. పోలీసులకు వచ్చిన ఇబ్బందేమిటన్న చర్చ సామాన్యుల్లో జరగడానికి కారణం అయింది. అంతకు మించి ఎంతో ఆర్భాటంగా నిర్వహించిన విశాఖ గర్జన గురించి డైవర్ట్ అవడానికి కూడా కారణం అయింది. మరి దీని వల్ల లాభపడింది.. వైఎస్ఆర్‌సీపీనా..? జనసేన పార్టీనా ?ఎవరైనా ఓ రాజకీయ నాయకుడు ఫలానా ప్రాంతానికి వెళ్తానని ప్రకటించిన తర్వాత సాఫీగా వెళ్లి వస్తే పెద్దగా హైలెట్ కాదు. ఆయన ఆ కార్యక్రమంలో ఏం మాట్లాడారో మాత్రం మీడియా రిపోర్ట్ చేస్తుంది. అదే ఆ నాయకుడి పర్యటనను అడ్డుకుంటామని ఎవరైనా ప్రకటించిన తర్వాత .. ఆ పిలుపుకు హైప్ వస్తే.. ఆటోమేటిక్‌గా ఆపర్యటనకు క్రేజ్ వస్తుంది. అలాంటిది స్వయగా ప్రభుత్వం.. పోలీసులు వందల మందిని మోహరించి అడ్డుకుంటే... ఆ పర్యటన సూపర్ సక్సెస్ అయినట్లే. కావాల్సినంత పబ్లిసిటీ వస్తుంది. ఈ విషయం రాజకీయ నేతలకు తెలియనిదేం కాదు. ఆటంకాలు ఎదురైతే.. వీరోచితంగా వెళ్లి కావాల్సినంత పబ్లిసిటీ తెచ్చుకోవడం రాజకీయ నేతల స్టైల్. అందుకే ఇలాంటి అవకాశాలు .. రాజకీయ పార్టీలు సామాన్యంగా ఇతర పార్టీల వారకి ఇవ్వవు. ముఖ్యంగా అధికార పార్టీలు అసలు ఇవ్వవు. కానీ ఇప్పుడు ఏపీలో భిన్నంగా జరుగుతోంది. విపక్షాలు



రోడ్డెక్కకుండా చేసి.. వాటికి కావాల్సినంత ప్రచారాన్ని హైప్‌ను అధికార పార్టీ తెచ్చి పెడుతోంది.ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు ఓ సారి పల్నాడు పర్యటనకు వెళ్లాలనుకున్నారు. ఆయన వెళ్లకుండా పోలీసులు ఇంటి గేట్లకు తాళ్లు కట్టేశారు.ఓ సారి విశాఖ విమానాశ్రం నుంచి బయటకు వచ్చాక.. గంటల తరబడి నిలిపివేయించారు. వైసీపీ నేతలను ఆయన వాహనానికి అడ్డం నిలబడేలా పోలీసులే సహకరించారు. చివరికి వెనక్కి పంపారు. ఆ తర్వాత తిరుపతిలోనూ ఇలాగే జరిగింది. ఇక లోకేష్ పర్యటనలనూ అడ్డుకున్నారు. ఇప్పుడు పవన్ కల్యాణ్ విశాఖ వస్తే అంతకు మించిన ప్రయారిటీ లేదన్నట్లుగా అడ్డుకున్నారు. అయితే ఇలా అడ్డుకున్న ప్రతీ సారి ఆ ఇష్యూ హైలెట్ అవుతోంది. రెండు , మూడు రోజుల పాటు చర్చనీయాంశమవుతోంది. పోలీసుల వైఖరిపై రకరకాల విశ్లేషణలు వస్తున్నాయి. దీని వల్ల తలపెట్టిన కార్యక్రమం జరగకపోయినా విపక్ష పార్టీలకు అంతకు మించిన పబ్లిసిటీ వస్తుంది. ప్రభుత్వం తీరుపై వ్యతిరేక ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్‌సీపీ వ్యూహాలను చూస్తున్న రాజకీయ విశ్లేషకులకు మరీ ఇంత వ్యూహం లేకుండా రాజకీయం ఎలా చేస్తున్నారన్నది అంతుబట్టకుండా ఉంది. విశాఖలో మూడు రాజధానుల కోసం గర్జన నిర్వహించారు. కానీ ఆవిషయం ఎవరూ చెప్పుకోవడం లేదు. పవన్ కల్యాణ్ అడ్డుకోవడంపైనా అసలు చర్చంతా జరుగుతోంది. మూడు రాజధానుల అంశం పక్కకుపోయింది. ఇదే కాదు.. గత మూడున్నరేళ్లుగా జరుగుతోంది. అయితే ఇటీవలి కాలం వరకూ టీడీపీ నేతల్ని అలా అడ్డుకుంటున్నారు.ఇప్పుడు జనసేనను కూడా ఆ జాబితాలో చేర్చారు. చివరికి అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొనేందుకు పరిటాల శ్రీరామ్,గంటి హరీష్ , వంగవీటి రాధా రాజమండ్రికి వస్తే వారినీ అడ్డుకున్నారు. వారు పాదయాత్రలో పాల్గొన్నారు. అడ్డుకునే ప్రయత్నం చేయడం వల్ల ఎవరికి నష్టం జరిగింది. ?ప్రతీకారం కోసమే చేస్తున్నారని రాజకీయ పార్టీల నేతలు అంటున్నారు. రాజకీయంగా తమకు ఎదురు వస్తున్నారని ఎలాగైనా అణిచివేయాలన్న తాపత్రయంతోనే ఇలా చేస్తున్నారన్న వాదన ఎక్కువగా వినిపిస్తోంది.కారణం ఏదైనా కావొచ్చు కానీ ఒకప్పుడు స్వేచ్ఛగాపాదయాత్ర చేసిన జగన్ ఇప్పుడు విపక్ష పార్టీలు రాజకీయ కార్యకలాపాలుచేసుకోకుడానియంత్రించాలనుకోవడంప్రజాస్వామ్య విరుద్ధమన్న వాదన ఎక్కువగా వినిపిస్తోంది. ఇలాంటి చర్యల వల్ల అధికార పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత పెరిగి.. విపక్షాలను బలపరుస్తున్నట్లవు తుంది. వైఎస్ఆర్‌సీపీ పెద్దలు ఈ అంశాన్ని ఆలోచించారో.. ఆవేశంలో లేకపోతే ప్రతీ స్వభావంతో ఈ చర్యలు తీసుకుంటున్నారో అన్ని పార్టీలకూ అర్థం కాని విషయం.

## మిస్టరీగా మారిన కిడ్నాప్

ఉయ్యూరు ప్రశాంతంగా ఉండే పల్లెటూరు లో బాలుడి అదృశ్యం తల్లితండ్రులను శోక సంద్రంలో ముంచటమే కాకుండా గ్రామస్తులను కలవరానికి గురిచేస్తుంది. ఉయ్యూరు మండలం కడవకల్లు గ్రామానికి చెందిన 13 సంవత్సరాల ప్రభు కుమార్ అదృశ్యం మిస్టరీగా మారింది. ఈ బాలుడిని ఎవరైనా కిడ్నాప్ చేశారా లేదా ఏదైనా ప్రమాదం జరిగిందా అనే సమాచారం తెలియక తల్లిదండ్రులు పడుతున్న బాధ వర్ణం నాతీతం. మాగంటి సురేష్ బాబు శోభారాణిల రెండో కుమారుడు ప్రభు కుమార్ ఉయ్యూరు విశ్వశాంతి స్కూల్లో ఏడో తరగతి చదువుతున్నాడు. ఈనెల 16వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఆడుకోవడానికి బయటకు వెళ్లిన ప్రభు కుమార్ మరలా ఇంటికి తిరిగి రాలేదు. మధ్యాహ్నం భోజనానికి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు ప్రభు కుమార్ గురించి ఆరా తీయడం మొదలెట్టారు అయితే ప్రభు కుమార్ జడ కనిపించకపోవడంతో పాటు ఎవరు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పోలీసుల్ని ఆశ్రయించారు. మిస్సింగ్ కేసుగా నమోదు చేసిన ఉయ్యూరు రూరల్ పోలీసులు వివిధ కోణాల్లో పరిశోధించారు కానీ ఫలితం లేదు. నాలుగు రోజులు గడుస్తున్న బాలుడి ఆచూకీ తెలియకపోవడంతో తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు తమ కుమారుడికి ఏమైనా ప్రమాదం జరిగి ఉంటుందేమోనని కన్నీరు మున్నీరవుతున్నారు.అయితే గ్రామంలో ఎప్పుడు ఇలాంటి సంఘటనలు చూడని గ్రామస్తులు సైతం భయాందోళన చెందుతున్నారు. ప్రభు కుమార్ ని ఎవరైనా కిడ్నాప్ చేశారా లేదా ఏదైనా ప్రమాదం జరిగిందా అనే విషయం కూడా తెలియడం లేదు. యధావిధిగా ఒకటి రెండు రోజులు హడావుడి చేసిన పోలీసులు ఈ కేసు పై క్రమంగా ఆసక్తి చూపటం లేదు. తల్లిదండ్రులు గ్రామస్తులు బాలుడి ఆచూకీ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు తీవ్రంగా గాలిస్తున్న ఫలితం లేకుండా పోతుంది. పోలీస్ అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తూ నిమగ్నమయ్యారు అధికారులు స్పందించి విచారణ వేగవంతం చేసి ఆ తల్లితండ్రుల గర్భ సోకాన్ని తీర్చాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .

## పామర్రు వైఎస్సార్సీపీ నేత దోవారి ఏసు దాస్ పార్టీ నుండి బహిష్కరణ

అమరావతి అక్టోబర్ 19 ;ఆంధ్రప్రదేశ్లో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మరోమారు విజయ ఢంకా మోగించాలని వైఎస్సార్సీపీ ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలకు సిద్ధం అవుతున్న వేళ సీఎం జగన్ కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. పార్టీలో క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడే వారి పైన చర్యలు మొదలు పెట్టారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై వేటు వేస్తున్నారు. ఇప్పటికే ఇలా నర్సాపురం మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి సుబ్బారాయుడు కొద్ది రోజుల క్రితం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే రావి వెంకట రమణను సీఎం జగన్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే.ఇప్పుడు తాజాగా కృష్ణా జిల్లా పామర్రు నియోజకవర్గానికి చెందిన దోవారి ఏసు దాస్ (డీవై దాస్)ను పార్టీ నుంచి బహిష్కరించారు. కాగా డీవై దాస్ 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత టీడీపీలో చేరారు.

2014లో టీడీపీ ఆయనకు టికెట్ ఇవ్వకుండా వర్ల రామయ్యకు ఇచ్చింది. దీంతో వైసీపీ తరఫున పోటీ చేసిన ఉప్పులేటి కల్పన నెగ్గారు. ఆ తర్వాత ఆమె టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో మళ్లీ 2019 ఎన్నికల తర్వాత డీవై దాస్ టీడీపీని వీడి వైసీపీలో చేరారు.అయితే పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు డీవై దాస్పై ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత సీఎం జగన్ ఆయన్ను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.కాగా 2019 ఎన్నికల్లో పామర్రు నుంచి వైసీపీ అభ్యర్థి కైలే అనిల్ కుమార్ గెలుపొందారు. టీడీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన పోటీ చేశారు. 2014 ఎన్నికల్లోనూ ఇక్కడ వైసీపీనే గెలిచింది. ఉప్పులేటి కల్పన వైసీపీ నుంచి గెలిచి ఆ తరువాత టీడీపీలోకి ఫిరాయించిన సంగతి తెలిసిందే.ఇక వచ్చే ఎన్నికల కోసం ఇక్కడ నుంచి టీడీపీ ఇప్పటికే అభ్యర్థిని ఆ పార్టీ ఖరారు చేసింది. పామర్రు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్గా వర్ల రామయ్య తనయుడు కుమార్ రాజా నియమితులయ్యారు. వైసీపీ తరఫున ప్రస్తుత ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పోటీ చేసే చాన్స్ ఉందని అంటున్నారు.

# పూర్ణ మార్కెట్ బంద్

విశాఖపట్నం విశాఖ నగరంలోని అతిపెద్ద మార్కెట్ అయిన పూర్ణ మార్కెట్ నేడు బంద్ అయింది. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పూర్ణ మార్కెట్ వర్తక సంఘం ఒకరోజు బంద్ పాటించింది. మార్కెట్లోని వర్తక సంఘం సభ్యులంతా తమ దుకాణాలు మూసివేసి నిరసన తెలియజేశారు. ప్రధానంగా పూర్ణ మార్కెట్ బయట రోడ్లపై చిరు వ్యాపారాలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఉత్తరాంధ్రలోని అతిపెద్ద మార్కెట్ గా పూర్ణ మార్కెట్ పేరుగాంచింది. రోజుకు కొన్ని లక్షల రూపాయల వ్యాపార లావాదేవీలు ఈ మార్కెట్లో జరుగుతూ ఉంటాయి. ఇంత గొప్ప చరిత్ర కలిగిన పూర్ణ మార్కెట్ ఇప్పుడు రోడ్లపై చిరు వ్యాపారుల వలన వ్యాపారాలు జరగక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వర్తక సంఘం ఆవేదన వ్యక్తం చేస్తుంది. వినియోగదారులు మార్కెట్లోకి రాలేని విధంగా ఇష్టానుసారంగా వీధి వ్యాపారులు అడ్డంగా రోడ్లపై వ్యాపారాలు చేయడం వలన మార్కెట్లోకి వచ్చి కొనేవారు తగ్గిపోయారని వ్యాపారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తక్షణం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేడు పూర్ణ మార్కెట్ వర్తక సంఘం ఒకరోజు బందుకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా పూర్ణ మార్కెట్ లోని దుకాణాలు మూసివేసి వర్తకులు తమ నిరసన తెలియజేశారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ కు తమ విజ్ఞాపనను తెలియజేసినట్టు పూర్ణ మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షుడు లక్ష్మీకాంత్ సాహో తెలిపారు.

# పారిశుధ్య పనుల పర్యవేక్షణలో కమిషనర్



నెల్లూరు పారిశుధ్య నిర్వహణ పర్యవేక్షణలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలలో జరుగుతున్న పనులను కమిషనర్ హరిత బుధవారం ఉదయం పరిశీలించారు. స్థానిక 1 వ డివిజన్ దొర తోపు ఎస్టీ కాలనీ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన కమిషనర్, చెత్త సేకరణ వాహనాలకు తడి, పొడి వ్యర్ధాలను విడివిడిగా అందించాలని సూచించారు. ప్రతి ఇంటికీ డస్ట్ బిన్ లు అందజేశారా అని స్థానికులను విచారించారు. ప్లాస్టిక్ వ్యర్ధాలను, కవర్లను డ్రైను కాలువల్లో వేయొద్దని, బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పారబోస్తే జరిమానాలు విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ఇప్పటికీ ఆధార్ ధ్రువీకరణ పత్రాలు ఎక్కువమందికి లేని కారణంగా వివిధ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నారని, వెంటనే స్థానికులకు ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. కొన్ని గృహాలకు విద్యుత్ సరఫరా లైన్ లేదని తెలుసుకున్న కమిషనర్ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతిన కనెక్షన్లు అందించాలని సూచించారు. అనంతరం స్థానిక 16 వ డివిజన్ బాలాజీ నగర్ లో పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పర్యవేక్షించి వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి అధికారులకు వివిధ సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో 1 వ 16 వ డివిజన్ కార్పొరేటర్లు నాగరాజు, వేనాటి శ్రీకాంత్ రెడ్డి, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ సంజయ్, డి.ఈ సురేష్, ఎస్.ఈ చాణక్య, శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది, సచివాలయం శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థాయిలో కళ్ల చెరువు వంతెన

ఏలూరు ప్రమాదకరస్థాయిలో కళ్ళచెరువు వంతెన,,ఏలూరు జిల్లా ,కామవరపుకోట మండలం. కళ్ళ చెరువు ,రంగాపురం మధ్యప్రధాన రహదారి వంతెన ప్రమాదకరంగా మారింది ఈ వంతెన మీదగా ఆసన్నగూడెం ,పోలాసగూడెం ,బాధరాల ,ఏములపల్లి ,ముడిచెర్ల పలు గ్రామాలకు సంబంధించి రోజుకి వేల సంఖ్యలు ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్కూల్ కి వెళ్ళవలసిన పిల్లలు బస్సుల కోసం అగచాట్లు పడుతున్నారు

## అక్టోబరు 24, 25, నవంబర్ 8న విఐపి బ్రేక్ లేదు

తిరుమల, దీపావళి ఆస్థానం, సూర్య, చంద్రగ్రహణాల దృష్ట్యా అక్టోబర్ 24, 25, నవంబర్ 8 తేదీల్లో వీఐపీ బ్రేక్ దర్శనాన్ని టీటీడీ రద్దు చేసింది.అక్టోబర్ 24న తిరుమల ఆలయంలో దీపావళి ఆస్థానం జరగనున్న నేపథ్యంలో వీఐపీ బ్రేక్ దర్శనం టిక్కెట్లను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 23న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.అదేవిధంగా, సూర్యగ్రహణం తరువాత అక్టోబర్ 25న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 7:30 గంటల వరకు దాదాపు 12 గంటల పాటు ఆలయం మూసివేయబడి ఉంటుంది. అక్టోబర్ 24న విఐపి బ్రేక్ దర్శనం కోసం ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించరు. నవంబర్ 7న చంద్రగ్రహణం ఏర్పడినందున, ఆలయ తలుపులు ఉదయం 8:30 నుండి సాయంత్రం 7:30 వరకు మూసివేయబడతాయి. కాబట్టి నవంబర్ 7న విఐపి బ్రేక్ దర్శనం కోసం సిఫార్సు లేఖలు ఆమోదించారు. సూర్య, చంద్ర గ్రహణాల నేపథ్యంలో అక్టోబర్ 25 మరియు నవంబర్ 8న శ్రీవాణి మరియు రూ.300 దర్శనం టిక్కెట్లను కూడా టీటీడీ రద్దు చేసింది.

# బిటిఎఫ్ పిర్యాదుతో ఉర్దూ టీచరును ఉద్యోగం నుండి తొలగించిన కర్నూలు విద్యాశాఖ

నంద్యాల అక్టోబర్ 19 ( విభారె) నంద్యాల అక్టోబర్ 19మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం ఏళ్లతరబడి 2011 నుండి 2020 విధులకు గైర్హాజరు గా ఉన్న ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ విధులకు గైర్హాజరు గా ఉన్న ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ విషయం దాచిన నందికోట్కూరు దొర్నిపాడు మండల విద్యాదికారులు2004 నుండి 2009 వరకు 4248 రోజులు జీతం లేని సెలవులు మంజూరు చేసిన నందికోట్కూరు దొర్నిపాడు మండల విద్యాదికారులు 04.10.2017 నుండి 30.12.2022 వరకు 818 రోజులు పాటు ముందస్తు అనుమతి లేకుండా మెడికల్ లీవ్ లో వెళ్ళినట్లు చెబుతున్న దొర్నిపాడు మండల విద్యాదికారులు ఉద్యోగంలో 2003 లో చేరిన ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ 2020 వరకు17సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకోగా అందులో దాదాపుగా సంక్రాంతి వేసవి దసరా సెలవులు మినహాయిస్తే17 సంవత్సరాలు సర్వీస్ లో కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే పనిచేశారు విధుల్లో ఇంత ఇర్రెగులర్ గా ఉన్న టీచర్ ను విద్యాశాఖా ధికారులు కొనసాగించి విద్యాశాఖను మరియు ప్రభుత్వాన్ని మోసం చేశారు. అంతేకాకుండా ఇర్రెగులర్ గా ఉన్న టీచర్ పై సకాలంలో చర్యలు చేపట్ట కుండా ఒకవైపు తోటి టీచర్లకు ఇబ్బంది కలిగించి, మరోవైపు ఉర్దూ చదువుచున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా దూరం చేయడం జరిగింది. ఇందుకు పూర్తీ భాద్యత మండల విద్యాశాఖా ధికారులదే అంతేకాకుండా ఇంత ఇర్రెగులర్ గా ఉన్న టీచర్ ను ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి 03 ఏళ్ళు డెప్యుటేష న్ వేసి మరొకమారు తప్పు చేసిన విద్యాశాఖా ధికారులు 26.04.2021 న ఆధారాలతో గౌరవ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కర్నూలు జిల్లావిద్యా శాఖాధికారి గారలకు పిర్యాదు చేసిన బహుజన టీచర్స్ ఫెడరేషన్ బీటీఎఫ్ బహుజన టీచర్స్ ఫెడరేషన్ పిర్యాదు చేసేవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కళ్ళు చెవులు మూసుకున్న విద్యాశాఖాధికారులు. గతంలో కూడా అనేక అంశాలపై పిర్యాదులు చేస్తే కొందరిపై చర్యలు తీసుకున్నారు మరికొందరిపై నేటికి విచారణ చేయకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్న వైనం బహుజన టీచర్స్ ఫెడరేషన్ పిర్యాదు పై స్పందించి 03.03.2021న విచారణకు ఆదేశించి18 నెలల తరువాత ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ ని ఉద్యోగం నుండి తొలగిస్తూ




ఉత్తర్వులు జారి చేసిన విద్యాశాఖాధికారులు ఇర్రెగులర్ గా ఉన్న టీచర్లను కాపాడుతూ, ప్రభుత్వ విద్యావ్యవస్థను పతనం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువు చున్న పేద వెనుకబడిన విద్యా ర్థులకు నాణ్యమైన విద్యనూ అందించకుండా వారి జీవితాల తో చెలగాటం ఆడుచున్న విద్యాశాఖా ధికారులు ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ కి సహకరిస్తూ విద్యాశాఖను ప్రభుత్వాన్ని, పేద ముస్లిం విద్యార్థులను మోసం చేసిన మండల విద్యాశాఖాధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన బహుజన టీచర్స్ ఫెడరేషన్ కర్నూలు విద్యాశాఖలో ఇంకా చాలామంది టీచర్లు పాఠశాలలకు వెళ్ళకుండా యూనియన్ల పేరుతో కొంతమంది విధులు నిర్వహించలేని మండల విద్యాశాఖాధికారులకు ఊడిగం చేస్తూ కొంతమంది ప్రభుత్వ విద్యావ్యవస్థను పతనం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న పేద, వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యనూ అందించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుచున్నారు. టీచర్లను ఇతర పనులకు కాకుండా చదువు చెప్పేందుకే వినియోగించాలని అధికారులకు బిటిఎఫ్ విజ్ఞప్తి చేసిందివివరాల్లోకి వెళితే :-నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం చాకరాజవేముల గ్రామం మండల పరిషత్ ఉర్దూ పాఠశాలలో పనిచేయుచున్న ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ గారు దాదాపుగా10 సంవత్సరాలు ఇర్రెగులర్ గా ఉండగా దానికి సంజామల నందికొట్కూరు దొర్నిపాడు మండల విద్యాశాఖాధికారులు సహకరిస్తూ ఒకవైపు తోటి టీచర్లకు ఇబ్బంది కలిగించి మరోవైపు ఉర్దూ చదువుచున్న పేద ముస్లీం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా దూరం చేయడం జరిగిందని, ఇందుకు పూర్తీ భాద్యత మండల విద్యాశాఖాధి కారులదేనని అంతేకాకుండా ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ కి సహకరిస్తూ విద్యాశాఖను, ప్రభుత్వాన్ని, పేద ముస్లిం విద్యార్థులను మోసం చేసిన మండల విద్యాశాఖాధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ ఉద్యోగంలో 2003 లో చేరిన ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ 2020 వరకు 17 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకోగా అందులో దాదాపుగా సంక్రాంతి వేసవి దసరా సెలవులు మినహాయిస్తే 17 సంవత్సరా లు సర్వీస్ లో కేవలం మూడు సంవత్సరాలు మాత్రమే పనిచేశారు.ఇందులో 2004 నుండి 2009 వరకు 4248 రోజులు జీతం లేని సెలవులు మంజూరు చేసిన నందికోట్కూరు దొర్నిపాడు మండల విద్యాది కారి. 04.10.2017 నుండి 30.12.2022 వరకు 818 రోజులు పాటు ముందస్తు అనుమతి లేకుండా మెడికల్ లీవ్ లో వెళ్ళినట్లు చెబుతున్న దొర్నిపాడు మండల విద్యాదికారి అంతేకాకుండా ఇంత ఇర్రెగులర్ గా ఉన్న టీచర్ ను ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి 03ఏళ్ళు డెప్యుటేషన్ వేసి మరొకమారు విద్యాశాఖాధికారులు తప్పు చేశారని బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కే.సతీష్ కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.చాకరాజవేముల ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ పై 26.04.2021న ఆధారాలతో గౌరవ పాఠశాల విద్యాశాఖ కమిషనర్ మరియు కర్నూలు జిల్లావిద్యాశాఖాధికారి కి బహుజన టీచర్స్ ఫెడరేషన్ బిటిఎఫ్ పిర్యాదు చేయగా స్పందించి 03.03. 2021న విచారణకు ఆదేశించి విచారణ పేరుతో కాలయాపన చేస్తూ దాదాపుగా 18 నెలల తరువాత ఉర్దూ టీచర్ శ్రీమతి నఫీజ్ నాజ్ నీన్ ని ఉద్యోగం నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారి చేయడం జరిగిందని కె.సతీష్ కుమార్ తెలిపారు. బిటిఎఫ్ పిర్యాదు చేయకపోతే వారిని ఉద్యో గంలోనే కొంసాగించే వారని అన్నారు బహుజన టీచర్స్ ఫెడరేషన్ పిర్యాదు చేసేవరకు ఎలాంటి చర్యలు తీసుకోకుండా కళ్ళు చెవులు మూసుకున్న విద్యాశాఖాధి కారులు గతంలో కూడా అనేక అంశాలపై పిర్యాదులు చేస్తే కొందరిపై చర్యలు తీసుకు న్నారు. మరికొందరిపై నేటికి విచారణ చేయకుండా చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.కర్నూలు విద్యాశాఖలో ఇంకా చాలామంది టీచర్లు పాఠశాలలకు వెళ్ళకుండా యూనియన్ల పేరుతో కొంతమంది అడ్మినిస్ట్రేషన్ అవగాహన లేని కొందరి మండల విద్యాశాఖా ధికారులకు ఊడిగం చేస్తూ మరి కొంతమంది ప్రభుత్వ విద్యావ్యవస్థను పతనం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుచున్న పేద వెనుకబడిన విద్యార్థులకు నాణ్యమైన విద్యనూ అందించకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుచున్నారని వారందరిని పాఠశాలకు పంపాలని ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, విద్యాశాఖా ధికారులకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ బి టిఎఫ్ విజ్ఞప్తి చేసింది ఈకార్యక్రమంలో బిటిఎఫ్ నేతలు జయపాల్ ఓబయ్య శేఖర్ సంజీవ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనంలోకి బద్వేల్ ఆర్ డి ఓ కార్యాలయం

## నేడు ప్రారంభించనున్న జిల్లా కలెక్టర్ విజయరామరాజు

## ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి



బద్వేల్ అక్టోబర్19:: కడపజిల్లా బద్వేలు రెవెన్యూ డివిజన్ కార్యాలయం కొత్త భవనం గురువారం ప్రారంభం కానుంది జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఈ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు అందుకు తగిన ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారు. స్థానిక పోరుమామిళ్ల రోడ్డు లోని తాలూకా కార్యాలయం సముదాయంలో ఇందుకోసం నూతనంగా భవనాన్ని నిర్మించారు ఈ భవనం మరో ప్రభుత్వ కార్యాలయం కోసం నిర్మించడం జరిగింది ఇప్పుడు ఈ భవనములో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. గత నెల రోజులుగా ఆధునిక సదుపాయాల తో భవనంలో అన్ని ఏర్పాట్లు చేశారు బద్వేలు కు ఈ ఏడాది మార్చిలో రెవెన్యూ డివిజన్ మంజూరైంది అదే ఏడాది పోరుమామిళ్ల రోడ్డు లోని ఒక ప్రభుత్వ నూతన భవనం లో కార్యాలయం ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ మూడో తేదీ బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా వైకాపా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని అందించారు. మొదటి ఆర్డీవోగా ఆకుల వెంకటరమణ బాధ్యతలు చూపించారు ఇప్పటికీ ఆయనే ఆర్డీవో గా ఉన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్డీవో కార్యాలయం భవనం సౌకర్యంగా లేకపోవడం కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఇవన్నీ గుర్తించిన ఆర్ డి ఓ వెంకటరమణ మరో భవనం కోసం ప్రయత్నించారు. ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణములో నూతనంగా నిర్మించిన భవనాన్ని ఆర్ డి ఓ ఎంపిక చేశారు గత నెల రోజులుగా నూతన భవనం లో కార్యాలయానికి అవసరమైన పనులన్నీ శరవేగంగా జరుగుతున్నాయి బుధవారం నాటికి అన్ని పనులు పూర్తి కావడంతో గురువారం ఈ భవనాన్ని జిల్లా కలెక్టర్ విజయరామరాజు ప్రారంభిస్తారు

# చేతబడి చేస్తున్నానంటూ వేధించారన్న కంగన!



ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ తనని విసిగించిన ఒక పాత ఆరోపణ గురించి మళ్లీ ప్రస్తావించి మీడియా హెడ్ లైన్స్ లోకి వచ్చింది. తాను మంత్రగత్తెను అని తాంత్రిక విద్యలతో విజయాల్ని వశం చేసుకుంటున్నానని నాపై ఆరోపించారంటూ గతాన్ని ఒకసారి తవ్వకుంది కంగన. "నేను నిజమైన మంత్రగత్తె వోహోహో..." అంటూ పరాచికం ఆడింది!కెరీర్ ఆరంభంలో కంగనా రనౌత్ పరిశ్రమలో విజయం సాధించడానికి బ్లాక్ మ్యాజిక్ ట్రిక్స్ ని ఉ పయోగించిందని వార్తా కథనం రాసిన ఒక ఎడిటర్ ను ఇప్పుడు మరోసారి వెంబడించింది. కంగనా రనౌత్ రీల్ లైఫ్ లోనే కాదు రియల్ గానే ఫైర్ బ్రాండ్ గా పాపులరైంది. తనకు ఏదో ఒక విధంగా అన్యాయం చేసిన వ్యక్తులను ( ఇందులో సహనటులు కూడా ఉన్నారు) తిరిగి ఎటాక్ చేసేందుకు ఆమె ఎప్పుడూ వెనుకడుగు వేయలేదు. ఫలితంగా కంగన నిరంతరం వివాదాలలో చిక్కుకుంటోంది. తాజాగా కంగన అప్పట్లో తనపై వచ్చిన ఆరోపణల గురించి గుర్తుచేసుకుంది.తనను అవమానించిన వారిపై ఇప్పుడు తనదైన శైలిలో కక్ష తీర్చుకుంటూ పంచ్ లు విసిరింది. నేను నా పనిని పూర్తి చేయడానికి పరిశ్రమలో విజయం సాధించడానికి బ్లాక్ మ్యాజిక్ (తంత్ర విద్య) వంటి పనులు చేసానని ఆరోపించారని కంగన తెలిపింది.ఇటీవల ఇన్ స్టాలో కంగనా రనౌత్ తన 'బ్లాక్ మ్యాజిక్ స్కిల్స్' గురించి ఒక ఎడిటర్ పత్రికలో ప్రచురించిన సంఘటన గురించి పోస్ట్ చేసింది. ఆమె ఇలా రాసింది.

"2016లో ప్రముఖ ప్రింట్ ఎడిటర్లలో ఒకరు 2707 తన పేపర్ లో పరిశోధనాత్మక కథనం రాసారు. నా చేతబడి నైపుణ్యాలకు ఆమె రుజువులను కూడా చూపించింది. నేను దీపావళి నాడు అందరికీ బహుమతులుగా పంపే లడూస్ (స్వీట్స్)లో నా పీరియడ్ బ్లడ్ ను మిక్స్ చేస్తానని ఆమె చాలా కచ్చితంగా ధృవీకరిస్తూ రాసింది" అంటూ వెల్లడించింది.కంగనా రనౌత్ ఇంకా ఇలా అన్నారు. "హా హా.. ఆ రోజులు సరదాగా గడిచాయి. సినిమా నేపథ్యం.. విద్య.. మార్గదర్శకత్వం.. ఏజెన్సీ.. సమూహాలు లేదా స్నేహితులు.. ట్రెండ్ లు లేకుండా నేను అగ్రస్థానానికి చేరుకున్నాను... కాబట్టి వారందరూ కలిసి బ్లాక్ మ్యాజిక్ చేస్తున్నానంటూ నింద వేసారు" అని కంగన అంది.రెండు శతాబ్దాల క్రితం స్త్రీలను మంత్రగత్తెలుగా అనుమానించి సజీవ దహనం చేయడం గురించి మాట్లాడుతున్న సద్గురు వీడియోను కూడా కంగన షేర్ చేసింది. ఒక క్లిప్ తో పాటు ఇలా రాసింది. "మీకు సూపర్ పవర్స్ ఉంటే మిమ్మల్ని మంత్రగత్తె అని అంటారు...నన్ను మంత్రగత్తె అని పిలిచేవారు కానీ.. నేను వారికి నాతో పెట్టుకునే సీన్ ని ఎప్పుడూ ఇవ్వలేదు! అయినా అతను(ఎడిటర్) నేను నిజమైన బ్లాక్ మెజీషియన్స్ అయి ఉండాలి.. వోహోహో అబ్ర కా దబ్రా (ఫైర్ ఎమోజీ)" అని ఫన్ నోట్ రాసింది.కంగనా రనౌత్ పై ఇలాంటి ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. కంగన మాజీ ప్రియుడు అధ్యాయన్ సుమన్ తన రుతుస్రావ రక్తాన్ని తాగేలా చేసిందని ఆరోపించాడు. వారు 2008 నుండి 2009 వరకు ఒక సంవత్సరం పాటు కలిసి ఉ న్నారు.తాజా ఇంటర్వ్యూలో కంగనా మాట్లాడుతూ-"ప్రజలు నన్ను రకరకాల పేర్లతో పిలిచినప్పుడు లేదా నా పీరియడ్ బ్లడ్ గురించి మాట్లాడినప్పుడు అది నన్ను బాధించదు. కానీ దానిని ఇదే నిజం అని చెప్పడం సరికాదు. ఎందుకంటే పీరియడ్స్ బ్లడ్ గురించి స్థూలంగా ఏమీ లేదు. మనం పీరియడ్స్ గురించి ఆలోచించినప్పుడు.. ఇది నా పునరుత్పత్తి సామర్థ్యం.. ఇది జన్మనిచ్చే నా సామర్థ్యం..." అని కంగన అంది. "పురుషుడి శరీర ద్రవాల గురించి స్థూలంగా ఏమీ లేకుంటే.. స్త్రీల శరీర ద్రవాల గురించి రహస్యంగా లేదా చెడుగా ఏమీ ఉండదు"అని కంగన వివరణ ఇచ్చింది.కంగన నటించిన తలైవి- ధాకడ్ ఇటీవల వరుసగా రిలీజై ఫ్లాపైన సంగతి తెలిసిందే. సర్వేష్ మేవారా దర్శకత్వం వహిస్తున్న 'తేజస్'లో తదుపరి కనిపించనుంది. ఇది కాకుండా 'ఎమర్జెన్సీ' అనే చిత్రానికి దర్శకత్వం వహించి తాను స్వయంగా ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఇందులో మహిమా చౌదరి- అనుపమ్ ఖేర్- శ్రేయాస్ తల్పాడే తదితరులు ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు.

# యంగ్ బ్యూటీ నిర్మాతగాను షేక్ చేస్తోందే!

'గాడ్సే' చిత్రంతో తెలుగులో లాంచ్ అయిన యంగ్ బ్యూటీ ఐశ్వర్యా లక్ష్మి సుపరిచితమే. తొలి సినిమా అంచనాలు అందుకోనప్పటికీ ఓ ఐడెంటిటీని తీసుకొచ్చింది. ఇటీవలే రిలీజ్ అయిన పొన్నియన్ సెల్వన్ లో నూ నటించింది. ఇందులో పూంగుళలి అనే పాత్రలో మెప్పించింది. ఈ సినిమా సక్సెస్ తో అమ్మడికి పాన్ ఇండియా వైడ్ గుర్తింపు దక్కింది.పైగా ఆ పాత్రకు మంచి పేరుతో పాటు ప్రశంసలు కూడా వచ్చాయి. నేషనల్ మీడియాలోనూ బాగానే





పాపులర్ అవుతుంది. పొన్నియన్ కంటే ముందు మాతృభాషలో..తమిళ్ లో కొన్ని సినిమాలు చేసింది గానీ..అవి అంతగా గుర్తింపున తీసుకురాలేదు. తాజా క్రేజ్ తో బ్యూటీ రెట్టించి ఉత్సాహంలో కనిపిస్తుంది. ఈ బ్యూటీ నటిగానే నిర్మాతగాను బిజీ అవుతోంది. నటిగా వచ్చిన సినిమాలు చేస్తూనే నిర్మాతగానూ అభిరుచిని చాటుతోంది.'కుమారి' టైటిల్ తో తమిళ.. మలయాళ భాషల్లో నటిస్తూ నిర్మిస్తోంది. త్వరలో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ' ఇది ఒక పురాణ ఇతిహాస జోనర్లో రూపొందిన థ్రిల్లర్ మూవీ. ఆ సినిమా చూసి అందరూ కచ్చితంగా థ్రిల్ ఫీల్ అవుతారు. రొటీన్కి భిన్నమైన సినిమా. ఇటీవలి కాలంలో కాన్సెప్ట్ చిత్రాలకు మంచి ఆదరణ దక్కుతోంది.ఆ కోవలో మా చిత్రం కూడా నిలుస్తుందని' తెలిపింది. ఇంకా ఈ బ్యూటీ చేతిలో మరికొన్ని సినిమాలున్నాయి. 'అర్చన 31 నాట్ ఔట్'.. 'గుట్ట కుష్తీ' వంటి సినిమాలు చేస్తోంది. మాలీవుడ్ లో 'క్రిస్టోఫర్'..'కింగ్ ఆఫ్ కోత' చిత్రాలు చేస్తోంది. పొన్నియన్ సెల్వన్-2 లో కూడా కంటున్యూ అవుతుంది.ప్రస్తుతం ఆ సినిమాకి సంబంధించి పనుల్లోనూ అమ్మడు నిమగ్నమవుతోంది. ఇలా ఓవైపు నటిగా బిజీగా ఉంటూనే..మరోవైపు నిర్మాణ రంగంలోనూ రాణిస్తోంది. అలాగే అమ్మడు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలతో యవతని ఉర్రూతలూగిస్తోంది.

# ఆకట్టుకుంటున్న అల్లు శిరీష్ బ్రేకప్ సాంగ్.. 'మాయారే'..!

వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తోన్న యువ హీరో అల్లు శిరీష్.. చాలా గ్యాప్ తర్వాత ఇప్పుడు "ఊర్వశివో రాక్షసివో" చిత్రంతో




పలకరించబోతున్నాడు. ఇందులో అందాల భామ అను ఇమ్మాన్యూల్ హీరోయిన్ గా నటించింది. పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశకు చేరుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమైంది. ఇటీవలే డేట్ ని ప్రకటించిన మేకర్స్.. ప్రమోషన్స్ స్పీడ్ పెంచారు.'ఊర్వశివో రాక్షసివో' సినిమా నుంచి ఇప్పటికే 'దీంతననా' అనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ అయింది. అచ్చు రాజమణి సంగీత సారథ్యంలో సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాట శ్రోతలను ఆకట్టుకుంది. ఈ క్రమంలో తాజాగా 'మాయారే' అనే సెకండ్ సాంగ్ లిరికల్ వీడియోని చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. 'పోరీల యెంటా పోకు ఫ్రెండూ.. ఆడుకుంటారు నిన్ను రౌండూ..' అంటూ సాగిన ఈ పాట ప్రేక్షకులను విశేషంగా అలరిస్తోంది.పడిపోకురా ఇస్తే స్మైలు... బతుకు అయితది గూడ్సు రైలు అంటూ అమ్మాయిలు చేసేదంతా చేసేసి జారుకుంటారని.. అమ్మాయిలంతా మాయని.. వాళ్ళతో పెట్టుకుంటే గాయాలు తప్పవని అల్లు శిరీష్ హిత బోధ చేస్తున్నారు. అతను తన బ్రేకప్ బాధను చెప్పుకుంటూ.. అబ్బాయిలందరికీ లెక్చర్ ఇస్తున్నాడు. ఈ బ్రేకప్ సాంగ్ లో శిరీష్ వేసిన స్టెప్స్ ఆకట్టుకుంటున్నాయి. దీనికి విజయ్ కొరియోగ్రఫీ చేశారు.'మాయారే' పాటకు అనూప్ రూబెన్స్ క్యాచీ ట్యూన్ కంపోజ్ చేసారు. గీత రచయిత కాసర్ల శ్యామ్ లవ్ లో ఫెయిల్ అయిన యువకుల భావాలకు సరిపోయే విధంగా లిరిక్స్ అందించారు. 'బిగ్ బాస్' ఫేమ్ సింగర్ రాహుల్ సిప్లిగంజ్ తనదైన శైలిలో ఈ గీతాన్ని ఆలపించాడు. ఇప్పటి వరకూ వచ్చిన 'ఊర్వశివో రాక్షసివో' ప్రమోషనల్ కంటెంట్ యూత్ ఆడియన్స్ ను ఆకట్టుకోగా.. లేటెస్టుగా వచ్చిన సాంగ్ కూడా అనూహ్య స్పందన తెచ్చుకుంటోంది.'విజేత' ఫేమ్ రాకేష్ శశి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ మరియు శ్రీ తిరుమల ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై ఈ సినిమా రూపొందింది. ధీరజ్ మొగిలినేని ఈ చిత్రాన్ని నిర్మించగా.. విజయ్ ఎం సహ నిర్మాతగా వ్యవహరించారు. తన్వీర్ మిర్ సినిమాటోగ్రఫీ అందించగా.. బాబు ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేశారు. కార్తీక్ శ్రీనివాస్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు.నేటి యువతరం ఆలోచనలకు అద్దం పట్టే సరికొత్త కాన్సెప్ట్ తో న్యూ ఏజ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన "ఊర్వశివో రాక్షసివో" సినిమా తెరకెక్కింది.

# భారత్‌తో మ్యాచ్‌కు ముందు పాక్ మాజీ కోచ్ ఘాటు వ్యాఖ్యలు..



పొట్టలు వేలాడేసుకుని, ఒళ్లు సహకరించక పాకిస్తాన్ మాజీ కెప్టెన్, మాజీ కోచ్ మిస్బా ఉ?ల్ హక్ తమ జట్టును ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశాడు.పాక్ ఆటగాళ్లకు ఫిట్‌నెస్‌పై పట్టింపు లేదని.. పొట్టలు వేలాడటం అందరికీ కనిపిస్తోందంటూ దారుణంగా విమర్శించాడు. శరీర కింది భాగంలో అధిక బరువు కారణంగా పరుగులు తీసేందుకు వారికి ఒళ్లు సహకరించడం లేదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు.టీ20 ప్రపంచకప్-2022 నేపథ్యంలో ఆస్ట్రేలియాలో ఉన్న పాకిస్తాన్ తొలుత ఇంగ్లండ్‌తో వార్మప్ మ్యాచ్ ఆడిన విషయం తెలిసిందే. ఇందులోపాక్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో టీవీ షోలో మాట్లాడిన మిస్బా ఉల్ హక్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.దేశవాళీ క్రికెట్‌లో పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు ఫిట్‌నెస్ టెస్టు అనేది పెద్ద జోక్‌లా తయారైందన్నాడు. అంతర్జాతీయ స్థాయి మాదిరిగానే ప్రమాణాలు నెలకొల్పాలని తాము ఎంతగా చెప్పినా ఫలితం లేకుండా పోయిందని వాపోయాడు.ఇంగ్లండ్‌తో స్వదేశంలో సిరీస్, వార్మప్ మ్యాచ్‌లో పరాజయం గురించి పరోక్షంగా ప్రస్తావిస్తూ.. "పాక్ ఆటగాళ్లు ఫిట్‌నెస్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్న విషయం స్పష్టంగా కనిపిస్తోంది. వకార్ నాలుగుసార్లు, నేను ఒకసారి కోచ్ పదవులను వదిలేసిన సంగతి తెలిసిందే.నాతో సహా షోయబ్ మాలిక్, యూనిస్ ఖాన్ వంటి ఆటగాళ్లకు ఫిట్‌నెస్‌పై దృష్టి ఉండేది. ఎవరో మమ్మల్ని ముందుకు తోస్తేనే ఆ విషయం గురించి ఆలోచించకుండా స్వయంగా మాకు మేముగా ఫిట్‌గా ఉండాలని శ్రమించేవాళ్లం.కానీ ఇప్పుడు.. ఆటగాళ్ల పొట్టలు బయటికి కనబడుతున్నాయి. ... అధిక బరువు కారణంగా వాళ్లు ఫీల్డ్‌లో పాదరసంలా కదలలేకపోతున్నారు. ఫిట్‌నెస్ ప్రమాణాలు తగిన స్థాయిలో లేకపోవడమే ఇందుకు కారణం" అని మిస్బా ఉల్ హక్ చెప్పుకొచ్చాడు. కాగా అక్టోబరు 23న టీమిండియాతో పాక్ ప్రపంచకప్-2022 టోర్నీలో తొలి మ్యాచ్ ఆడనుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190